# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 05-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 162 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## చౌటుప్పల్ లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలి

టిఎస్సివి అధ్యక్షులు నర్రి స్వామి కురుమ

➤ మిగతా 2వ పేజిలో..

## ఇష్టానుసారం.. మరమ్మతులు పూజ్యం

- మిషన్ భగీరథ పైపులైన్ తవ్వకాలతో ధ్వంసమైన సీసీ రోడ్లు
- అధికారుల నిర్లక్ష్యంతో గ్రామీణ ప్రజల అవస్థలు

➤ మిగతా 2వ పేజిలో..

# ఖిలా వరంగల్ ప్రాంతాన్ని ఎకో, టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేస్తాం

- రాష్ట్ర దేవదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ
- కాకతీయుల కాలం నాటి 20 గుళ్లను భక్తులు దర్శనం చేసుకునేలా అభివృద్ధి చేస్తాం
- రాష్ట్ర ముఖ్యమంత్రి చే సెప్టెంబర్ 9న మ్యూజియం ప్రారంభానికి చర్యలు



హైదరాబాద్, ఆగస్టు 4( నిజం చెపుతాం న్యూస్ )

ఖిలా వరంగల్ ప్రాంతాన్ని ఎకో, టెంపుల్ టూరిజం గా అభివృద్ధి చేస్తామని అందుకు ప్రణాళికలు రచించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు.

ఆదివారం మంత్రి కొండా సురేఖ గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్ తో కలసి ఖిలా వరంగల్లోని రాతి కోట ఉత్తర ద్వారం, ఏకాశీల క్రీడా మైదానం, అగర్త చెరువు మత్తడి, అగర్త చెరువు, లక్ష్మీ పత్రి గండి త్రికుటాలయాన్ని, పురావస్తు శాఖ మ్యూజియం, శంభుని గుడి ప్రాంతాలను పరిశీలించి ఏకో టూరిజం తో పాటు టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేయుటకు సంబంధిత అధికారులు పలు సూచనలు చేశారు.వరంగల్ రాతికోట ద్వారం వద్ద నిలిచిన వర్షపు నీరును పరిశీలించి, నీరు నిలవడానికి కారణాలు అధికారులతో తెలుసుకొని నిల్వ ఉండకుండా సాంకేతికపరంగాచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అగర్తల చెరువును పరిశీలించి చెరువు సుందరికరణ, బోటింగ్, ఫిషింగ్, లైటింగ్ తదితర ఏర్పాటుకు సమగ్ర ప్రణాళికలు చేయాలని మంత్రి అన్నారు.ఖిలా వరంగల్ లో నిర్మించిన కమ్యూనిటీ హాల్ పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కమ్యూనిటీ ప్రజల సౌకర్యార్థం అదనంగా మొదటి అంతస్తు నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ కు మంత్రి సూచించారు.

పురాతన కట్టడాలు చెట్లు, పిచ్చి మొక్కలతో పేరుకుపోయి వాటి ఆకారం కనబడడం లేదని వెంటనే జంగల్ క్లియరెన్స్ చేయించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా పురావస్తు శాఖ మ్యూజియంలో పరిశీలించిన మంత్రి, పెండింగ్ నిధులు ప్రభుత్వం నుండి మంజూరు చేయిస్తామని, యుద్ధ ప్రాతిపదికన ఇంకనూ మిగిలి ఉన్న పనులను పూర్తిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి సెప్టెంబర్ 9 న జిల్లాకు రాక సందర్భంగా ప్రారంభించుటకు సిద్ధం చేయాలన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పురాతన కాలం నాటి కట్టడాలను పరిరక్షించడం తో పాటు ఖిలా వరంగల్ ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకువచ్చి భక్తులను, పర్యాటకులను ఆకర్షిస్తూ, ప్రభుత్వ ఆదాయం పెరిగేలా అభివృద్ధి పరుస్తామన్నారు.ఖిలా వరంగల్ చుట్టుప్రక్కల ఉన్న కాకతీయుల కాలం నాటి 20 గుళ్లను పునరుద్ధరణ చేసి పర్యాటకులు దైవ దర్శనం చేసుకునేలా

దేవదాయ శాఖ ద్వారా అభివృద్ధి చేస్తామని, అయ్యగార్లను కూడా నియమిస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు పడావు పడకుండా ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా అభివృద్ధి చేస్తామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులను రాబట్టుకొంటూ, కేంద్ర ప్రభుత్వం నుండి కూడా రావాల్సిన నిధులను సేకరించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. వన మహోత్సవంలో భాగంగా వరంగల్ కోటలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను కోరారు.

అనంతరం మంత్రి శంభుని దేవాలయంలో అర్చకులు మంత్రి చే ప్రత్యేక పూజలు నిర్వహింప జేశారు. ఆలయంలోని పలు సమస్యలు సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకురాగా, పరిష్కరించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ సురేష్, ఓని స్వర్ణలత భాస్కర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి, కుడా ప్రాజెక్ట్ అధికారి అజిత్ రెడ్డి, పురావస్తు, మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, ఇరిగేషన్, ఎండోమెంట్ , ఎన్పీడీసీఎల్, వైద్య ఆరోగ్య సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .



## ఏడాదిలోగా 25 వేల ఉద్యోగాలు : మంత్రి సవిత

హైదరాబాద్, ఆగస్టు 4( నిజం చెపుతాం న్యూస్ )

ఏపీ చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత కీలక ప్రకటన చేశారు. మంగళగిరిలోని ఏపీ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల శాఖ కార్యాలయంలో మంత్రి సవిత శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలోనే గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని%% ఏపీ ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు ద్వారా ఏడాదిలోగా 25 వేల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించారు. ఇందుకోసం ప్రతి జిల్లాలో శిక్షణా కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

గ్రామీణ యువతకు ఉపాధి కల్పించేందుకు రుణాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. 8వ తరగతి విద్యార్హత ఉన్న యువతకు రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు రుణాలు అందించి ఉపాధి కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

## కెసిఆర్‌తో సబిత భేటీ

హైదరాబాద్, ఆగస్టు 4 (( నిజం చెపుతాం న్యూస్ )

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భేటీ అయ్యారు. కుమారుడు కార్తిక్ రెడ్డితో కలిసి ఆదివారం కేసీఆర్ దగ్గరకు వెళ్లిన సబితా ఇంద్రారెడ్డి ఆయనతో సమావేశమయ్యారు.ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ సభ్యులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో పాటు ఇతర మహిళా ఎమ్మెల్యేలను అవమానపరిచేలా మాట్లాడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సబితా ఇంద్రారెడ్డితో మాట్లాడిన కేసీఆర్.. ఆ వివరాలను అడిగి తెలుసుకున్నారు.సబితా ఇంద్రారెడ్డి తనయుడు కార్తీక్ రెడ్డితో కూడా కేసీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి భవిష్యత్ కార్యాచరణపై కూడా చర్చించినట్లు సమాచారం.

## రైతుగా మారిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- స్వయంగా వరి నారు పీకి పొలంలోకి దిగి వరి నాట్లు వేసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు
- రైతులతో ప్రేమగా మాట్లాడిన కలెక్టర్



హైదరాబాద్, ఆగస్టు 4( నిజం చెపుతాం న్యూస్ )

ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ ఆనుకుని ఉన్న ఔరంగాబాద్ గొల్ల నారాయణ రైతు పొలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు వారాంతంలో ఇద్దరు పిల్లలను తీసుకుని కూలీలతో కలిసి వరి నాట్లువేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..నారు మడి నుంచి పంట అమ్మకం వరకు ప్రతి దశలో రైతుకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేసి రైతు లాభదాయక సాగు చేసే దిశగా అధికారులు పని చేయాలని ఆదేశించారు. వరి నాట్లు వేస్తున్న రైతుల పొలాలను పరిశీలించి, సాగు పద్ధతులను, పంటలో వచ్చే లాభం, సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, తదితర అంశాలపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం ప్రారంభించాలి : డిప్యూటీ సీఎం

హైదరాబాద్, ఆగస్టు 4( నిజం చెపుతాం న్యూస్ )

రాష్ట్రంలో ఇప్పటికే స్థలం అందుబాటులో ఉన్న 20 ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్‌ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆయన విద్యాశాఖ, ఆర్ అండ్ బీ, ప్రైవేట్ నిర్మాణ సంస్థ తదితరులతో సమీకృత పాఠశాలలు, లేఅవుట్, నిర్మాణ డిజైన్లు, వసతులు, బడ్జెట్ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మొదటి దశలో ప్రారంభిస్తున్న 20 ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణాలను వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ విషయమై ఇప్పటికే నిర్మాణ సంస్థకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పలు సూచనలు చేశారు.కాగా, గతంలో చేసిన సూచ నలు ఏ మేరకు అమలు చేశారంటూ ఫ్రీ కాస్ట్ నిర్మాణ సంస్థ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి ఇప్పటి వరకు వచ్చిన స్థలాల వివరాలను డిప్యూటీ సీఎం విద్యాశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు 37 ప్రాంతాల్లో 49 పాఠశాలల నిర్మాణాలకు సంబంధించిన వివరాలు వచ్చాయని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం వివరించారు.

### అన్ని నిర్మాణాలు పూర్తయ్యే వరకు ప్రతి వారం సమీక్ష సమావేశం

ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం వేగవంతం చేసేందుకు ప్రతి వారం సమీక్షా సమావేశం నిర్వహించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో క్రీడలకు అనువైన స్థలం, పార్కులు తదితర వాటి నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయులకు ట్రిపుల్ బెడ్‌రూమ్, ఇతర సిబ్బందికి డబుల్ బెడ్‌రూమ్, ఉన్నత విద్యాశాఖా ధికారులు పర్యటించే క్రమంలో సౌకర్యవంతమైన నిర్మాణాలు ఉండాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.



ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం వేగవంతం చేసేందుకు కమిటీ సభ్యులను విభజించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. ఆగస్టు 15, గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా క్రీడాపోటీలు నిర్వహించా లని, విద్యార్థులకు క్రీడా పోటీలు, ఇతర ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారుల ను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

### అంబేద్కర్ నాలెడ్జ్ కోచింగ్ సెంటర్ల నిర్మాణంలో వేగం పెంచాలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న అంబేద్కర్ నాలెడ్జ్ కోచింగ్ సెంటర్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని ఆదేశించారు. ఈ భవనాలకు అవసరమైన స్థలం, నిర్మాణ వ్యయంపైన సమీక్షించారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో నిర్మిస్తున్న విజ్ఞాన కేంద్రాలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదా పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నిర్మించాలని, వాటిని స్థానిక కళాశాల విద్యార్థులు కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ సమావేశంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, డిప్యూటీ సీఎం ప్రత్యేక కార్యదర్శి కృష్ణభాస్కర్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, మహాత్మా జ్యోతిబాపూలే కార్యదర్శి సైదులు, ఎస్టీ, ఎస్సీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ కార్యదర్శి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భద్రత లేని సి పి ఎస్ ఉద్యోగుల కుటుంబాలకు బాసటగా టి ఎస్ సి పి ఎస్ ఈ యు చేయూత

➤ మిగతా 2వ పేజిలో..

## మూసి వంతెనపై రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

➤ మిగతా 3వ పేజిలో..

## శాసనసభ్యులు మిర్యాలగూడ గారికి వినతి పత్రం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 4 (నిజం చెపుతాం)

విషయం: రాత్రి వేళలో రెండు గంటలపాటు వెసులుబాటు కల్పించడం గురించి

మేము అనగా మిర్యాలగూడ పట్టణంలోని ఆయావీధులలో హెూటల్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఫ్యూడ్ కోర్టులు 100 కు పైగా ఉన్నాయని, సుమారు 2 వేల మంది ఉపాధి పొందుతున్నాం. దీని ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్నాము. ఒక్కొక్క హెూటల్లో ఐదు నుంచి పదిమంది వర్కర్లు పనిచేస్తున్నారని వారికి కుటుంబాలు కూడా జీవనాధారంగా మారింది. హెూటలకు రాత్రి 10 గంటల తర్వాతనే గిరాకీ ఉంటుంది. జిల్లాలో ఎక్కడలేని విధంగా మిర్యాలగూడ పట్టణంలో రాత్రి పదిన్నర గంటల తర్వాత హెూటల్స్ మూసివేయాలని పోలీసులు ఒత్తిడి తీసుకొస్తున్నారని దానివలన తమ హెూటల్కు గిరాకీ లేక ఇబ్బందులు పడుతున్నాము. గిరాకి కోసం తయారు చేసుకున్న ఆహార పదార్థాలు అమ్ముడుపోక వృధా చేయాల్సి వస్తుంది. పదిన్నర తర్వాత గిరాకీ ఉంటుందని కానీ అప్పటికే పోలీసులు హెూటల్ లను బంద్ చేస్తున్నారు. హెూటల్లు పాన్ షాపులకు గిరాకిలేగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. కనీసం కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితి ఏర్పడింది. పైగా రాత్రి వేళలో హెూటల్ వద్దకు పోలీసులు వచ్చి హెూటల్ యజమానులతో పాటు తినేందుకు వచ్చి వినియోదారులపై లాఠీచార్జి చేస్తున్నారు. దీనివల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము...మా యందు దయవుంచి పట్టణంలో, బైపాస్ రోడ్డు వెంట హెూటల్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఫుడ్ కోర్టులకు రాత్రి వేళలో 12 గంటల వరకు తెరిచి ఉంచుకునేలా వెసులుబాటు కల్పించాలని తమరి ద్వారా కోరుకుంటున్నాం...వెసులుబాటు అవకాశాన్ని కల్పించి మా జీవనాధారాన్ని కాపాడాలని ప్రాధాయపడుతున్నాం. ఈ కార్యక్రమంలో హెూటల్స్,ఫుడ్ కోర్టులుఫాస్ట్ ఫుడ్ సెంటర్ల యజమానులు పాల్గొన్నారు.

## బత్తుల లక్ష్మారెడ్డి గారి నేతృత్వంలో వన మహెూత్సవం: 25,000 మొక్కల పెంపకం ప్రారంభం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 4 (నిజం చెపుతాం) శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి "నేను నా మిర్యాలగూడ" కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహించిన వన మహెూత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మిర్యాలగూడ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. మొత్తం 25 వేల మొక్కల పెంపకం లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగింది, అందులో వైష్ణవి ఫుడ్ ప్రొడక్ట్స్ వారు 250 మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు ప్రతి రైస్ మిల్ ఆధ్వర్యంలో 250 మొక్కలను నాటుతామని ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. "నేను నా మిర్యాలగూడ" పర్యావరణ పరిరక్షణలో వారు కూడా భాగస్వామ్యులు అవుతున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా వ్యాపార వాణిజ్య సంఘాలు, విద్యావంతులు, మేధావులు ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు అవుతూ, మిర్యాలగూడ నియోజకవర్గాన్ని ప్రకృతి వనంగా తీర్చి దిద్దాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు, కాంగ్రెస్ నాయకులు, మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ

**-ఆ భగవంతుడు సకాలంలో నీటిని ఇచ్చినందుకు ఆనందంగా ఉంది-ఎమ్మెల్యే**





మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 4(నిజం చెపుతాం). మిర్యాలగూడ నియోజక వర్గంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి లి మరియు డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో. వజీరాబాధ్ కెనాల్ మరియు ముల్కల్ కాల్వ కెనాల్లి లను ఓపెన్ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా రైతులు ఆనందంతో వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం రుణ మాఫీ చేసిన సందర్భంగా రైతులు సంబురాల్లో ఉన్న సమయంలోనే ఇలా ఆ భగవంతుడు కూడా కరుణించి రైతులకు సకాలంలో నీటిని అందించడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు.. అలాగే కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ ఈ ప్రభుత్వం ఎల్లపుడూ రైతులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా మోత్కుపల్లి నవీన్



రాజాపేట,ఆగస్టు 4(నిజంచెపుతాం)రాజాపేట మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా పారుపల్లి గ్రామానికి చెందిన మోత్కుపల్లి నవీన్ కుమార్ ను మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నియమిస్తూ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి నవీన్ మాట్లాడుతూ.నాపై నమ్మకం ఉంచి, మండల అధ్యక్షుడిగా నియమించినందుకు. మాదిగల సూర్యుడు మందకృష్ణ మాదిగ కు ,జిల్లా అధికార ప్రతినిధి సందెల శ్రీనివాస్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ,ఎం ఈ ఎఫ్ జిల్లా ఇన్చార్జి ఇంజ మహేష్ మాదిగ కు ఎమ్మార్పీఎస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చౌటుప్పల్ లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలి

**టిఎస్సివి అధ్యక్షులు నర్రి స్వామి కురుమ**



చౌటుప్పల్ ఆగస్టు4 (నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఆదివారం తెలంగాణ సామాజిక చైతన్య వేదిక విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక నాయకులు రామ ప్రతిజ్ఞ చారి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు,లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి,హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చౌటుప్పల్ లో సబ్ కోర్టు ఏర్పాటు చేసే వరకు మన తెలంగాణ సామాజిక చైతన్య వేదిక కార్యకర్తలంతా పోరాటాలు నిర్వహించి,ప్రజల్లో చైతన్యాన్ని కలిగించాలని,వివిధ పార్టీలు,సామాజిక సంఘాలు నిర్వహించే అఖిలపక్ష సమావేశాల్లో పాల్గొనాలని సూచించారు. సబ్ కోర్టు చౌటుప్పల్ లో కాకుండా రామన్నపేటలో ఏర్పాటు చేస్తే నారాయణపురం, పోచంపల్లి మండలాల పరిధిలోని గ్రామాల్లోని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతా యన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా సబ్ కోర్టు చౌటుప్పల్ లో ఏర్పడే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నాయకులు పట్నం రమేష్,మునం చంద్రశేఖర్, నరసింహ,కొలను ఈశ్వర్,వీరస్వామి, గణేష్,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టానుసారం.. మరమ్మతులు పూజ్యం

**మిషన్ భగీరథ పైపులైన్ తవ్వకాలతో ధ్వంసమైన సీసీ రోడ్లు**

**అధికారుల నిర్లక్ష్యంతో గ్రామీణ ప్రజల అవస్తలు**










యాదగిరిగుట్ట,ఆగస్టు 4(నిజంచెపుతాం)

యాదగిరిగుట్ట మండలంలో మిషన్ భగీరథ పథకం అస్తవ్యస్తంగా మారింది. ఏళ్లు గడిచిన గుత్తేదారుల,నిర్లక్ష్యం అధికారుల ఉదాసీనత వైఖరి వల్ల గ్రామాల్లో పైపులు వేసేందుకు సీసీ రోడ్లను తవ్వి అలాగే వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామాల్లో ఏ కాలనీ చూసినా అంతర్గత రహదారులు గుంతల మాయంగా దర్శనమిస్తున్నాయి. మిషన్ భగీరథ పైపులైన్ పేరిట సీసీ రోడ్లను ఇష్టానుసారంగా తవ్వి మళ్లీ సీసీ ప్యాచ్ వేయడం మరిచారు. దీంతో రోడ్లు ఛిద్రమై వాహదారులే కాక, పాదాచారులు సైతం అస్తవస్తలు పడుతున్నారు. రూ లక్షలు వెచ్చించి వేసిన సీసీ రోడ్లు తవ్వి మట్టితో పూడ్చడం వల్ల, వర్షాలకు మళ్ళీ గోతులు పడటంపరిపాటిగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని గుంతలను కాంక్రీట్ వేసి పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం: బొడ్డు నాగరాజు గౌడ్



మునుగోడు ఆగస్టు 04 (నిజం చె బు తాం ): మునుగోడు మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు మిర్యాల వెంకటేశం అనారోగ్యంతో మృతి చెందగా ఇట్టి విషయం తెలుసుకొని బిజెపి జిల్లా నాయకులు బొడ్డు నాగరాజు గౌడ్ మృతదేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి తన వంతు సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించినారు ఇట్టి కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పెంబల జానయ్య, జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, మాజీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ మజీద్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ సాజిద్, బీజేవైఎం మండల నాయకులు ఏర్పుల నగేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సతీష్, గుర్రం బలరాములు, రుద్ర రవి, గంజి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు...

## భద్రత లేని సి పి ఎస్ ఉద్యోగుల కుటుంబాలకు బాసటగా టి ఎస్ సి పి ఎస్ ఈ యు చేయూత



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 4 (నిజం చెపుతాం)

ఇటీవల గుండెపోటుతో మరణించిన రిటైర్డ్ సిపిఎస్ ఒకేషనల్ టీచర్ ఎద్దు ఉపేంద్రం కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సేకరించిన 3 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం స్థానిక ఎన్ వి ఆర్ గార్డెన్, మిర్యాలగూడ లో అందించారు.లిలిఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సి.పి.ఎస్ విధానం రద్దు అశం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సుముఖంగా ఉందని ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పాత పెన్షన్ పునరుద్ధరణకు కృషి చేస్తానన్నారు.లిలిఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నూతన పెన్షన్ విధానం వల్ల రిటైర్మెంట్ అనంతరం వృద్ధాప్యంలో పెన్షన్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పాత పెన్షన్ పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారులిలిరాష్ట్రఅధ్యక్షులు స్థితప్రజ్ఞ గారు నూతన పెన్షన్ పథకం అమలు చేసిన 1 సెప్టెంబర్ 2004 నుండి ఇప్పటి వరకు ఎంతో మంది ఉద్యోగ , ఉపాధ్యాయలు మరణించడం జరిగింది,ఉద్యోగుల పైన ఆధారపడ్డ చాలా కుటుంబాలు రోడ్డున పడ్డారనీ తెలియజేశారు. సి పి ఎస్ విధానం అమలు చేయడం వల్ల ఉద్యోగ,ఉపాధ్యాయలకు ఆర్థిక, ఆరోగ్య భద్రత లేకపోవడం వల్ల త్రీవ్రమైన వత్తిడి కి లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 317 బాధితుల సమస్యలకు పరిష్కారం చూపి, దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న 30 వేల ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించి ఉద్యోగుల గుండెల్లో నిలిచిన ముఖ్యమంత్రి గారు సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేసి 3 లక్షల ఉద్యోగ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.లిలి

టి పి సి సి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వరంగల్ బహిరంగ సభలో మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాజస్థాన్, ఛత్తీస్గఢ్, జార?ండ్, హిమాచల్ ప్రదేశ్ లలో మా పార్టీ ఏ విధంగా ఎన్ పి ఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించినదో అదే మాదిరి తెలంగాణ లో కూడా నూతన పెన్షన్ స్కీం సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను తిరిగి ప్రవేశ పెడతామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అతి త్వరలో సి.పి.ఎస్ రద్దుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తుందని త్వరలోనే ఉద్యోగ ఉపాధ్యాయులు పాత పెన్షన్ పునరుద్ధరణ శుభవార్త వింటారన్నారు.లిలిఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఈడిగె నరేష్ గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపెందర్, ఉపాధ్యక్షులు సురెందర్ సింగ్ ఠాగూర్, జిల్లా అధ్యక్షులు శిరందాసు రామదాసు, విజయ్, పంకజ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొరివి కృష్ణ ఫారూఖ్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.లిలి

## వాసవి పరపతి సంఘం అధ్వర్యంలో ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు



ఆలేరు ఆగస్టు 4 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో వాసవి పరపతి సంగమ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్షిప్ డే సందర్భంగా పద్మావతి ఫంక్షన్ హాల్ లో వాసవి పరపతి సంఘం సభ్యులు అందరూ కలిసి కేక్ కట్ చేసి ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలియజేసి ఎప్పటికీ ఇలాగే స్నేహితులందరూ కలిసి సంతోషంగా ఉండాలని ఒకరికొకరు సహాయం చేసుకునే విధంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో సంగమ్ అధ్యక్షులు ఐడియా శ్రీనివాస్,కోశాధికారి కస్తూరి వెంకటేష్,ఉపాధ్యక్షులు సముద్రాల రవి,శ్రీను,సభ్యులు నాగబాండి నాగేందర్,బెలదే సంతోష్,కస్తూరి శ్రీను,బుక్కల శ్రీను,కొత్త విరేషం,చందా నర్సింహులు,చాడ శేషణ పాల్గొన్నారు.

## గోమాత ను పూజిద్దాం..గోవులను కాపాడుకుందాం..



**- దివిజ ఫౌండేషన్ చైర్మన్ పటేల్ వంశీరెడ్డి**

ఆలేరు ఆగస్టు 4 (నిజం చెపుతాం)

గోవులను కాపాడుకొని గోమాతను పూజించాలని దివిజ ఫౌండేషన్ చైర్మన్ పటేల్ వంశీరెడ్డి కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక లోని గోశాలను అమావాస్య సందర్భంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమావాస్య సందర్భంగా గోవులకి పండ్లు, కూరగాయలు తినిపించడం జరిగిందనీ అన్నారు. గోవు సంరక్షణ కొరకు ట్రస్ట్ కార్యాలయం లో నగదు సమర్పణ చేయడం జరిగింది. ఆలేరు మండల పరిధిలోని శివాలయం,రంగనాయక ఆలయం,మాతా పితృ గోక్షేత్రం లో కూడా భక్తులు గోవు సంరక్షణ కొరకు ఆర్థిక సహాయ,సహకారం అందించాలని కోరారు. సంవత్సరం లోని విశేషమైన రోజుల్లో దైవ సంకల్పం తో సమయం కేటాయించగలరని కోరారు. కార్యసిద్ధి సకల దేవతల ఆశీర్వచనం కొరకు గోశాలలో భక్తులు భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలి



టి.జే.యు జిల్లా అధ్యక్షులు ఎండి.షానూర్ బాబా డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 04(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో ఆదివారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి.షానుర్ బాబా మాట్లాడుతూ...గత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో వర్కింగ్ జర్నలిస్టులకు పేరుకు మాత్రమే ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం జరిగింది. పెండ్డింగ్ లో ఉన్న ప్రతి ఒక్కరికీ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు పూర్తి స్థాయిలో పట్టాలు పంపిణీ చేయాలి,ఇప్పటి వరకు పంపిణీకి నోచుకోకపోవడం చాలా బాధాకరం అన్నారు. వెంటనే ఆయా నియోజక వర్గ శాసనసభ్యులు,ప్రభుత్వ అధికారులు,సమస్యను తక్షణమే స్పందించి, నివాసయోగ్యకరమైన స్థలాలను కేటాయించి పట్టాలను పంపిణి చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం అందించబోయే ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని జర్నలిస్టులకు కూడా మొదటి విడతలో వర్తింప చేసే విధంగా చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి.ఖాజా ఫసి యుద్దీన్,జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్న బత్తిన మత్యాస్,జిల్లా కార్యవర్గ సభ్యులకు గట్టికొప్పుల శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి శ్రీనివాస్,పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్టు గేట్లు సోమవారం ఉదయంఎత్తివేత

**-దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 4 (నిజం చెపుతాం)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు రిజర్వాయర్ పూర్తి నీటి సామర్థ్యంతో నిండే అవకాశం ఉన్నందున ఈనెల 5న ఉదయం 8 గంటలకు నాగర్జున సాగర్ ప్రాజెక్టు రేడియల్ క్రస్ట్ గేట్లను ఎత్తివేయనున్న దృష్ట్యా ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఒక ప్రకటన కోరారు .ప్రజలేవరు నదిలోకి స్నానానికి వెళ్లవద్దని,యువకులు ఈత కొట్టేందుకు నదిలోకి వెళ్లవద్దని, అదేవిధంగా పశువులు ,మేకలు, గేదలు వంటి వాటిని నదిలోకి తీసుకువెళ్ల వద్దని ఆయన కోరారు . ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నుండి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు భారీ వరద కొనసాగుతున్నదని, ఏ సమయంలోనైనా నాగార్జునసాగర్ ప్రాజక్ట్ రిజర్వాయర్ పూర్తి నీటి నిలువ సామర్థ్యానికి చేరుకుంటుందని తెలిపారు.ప్రాజక్ట్ పూర్తి సామర్థ్యం 312.505 టీఎంసీల కు గాను, ఇప్పటివరకు 266.358 టీఎంసీల సామర్థ్యానికి చేరిందని, శ్రీశైలం ప్రాజెక్టు నుండి వరద ఉధృతి కొనసాగుతున్న దృష్ట్యా నాగార్జునసాగర్ ప్రాజెక్టు రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం ఏ సమయంలోనైనా చేరుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని 5 తేదీన ఉదయం 8 గంటలకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా సుమారు రెండు లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ భాగానికి వదిలి వేయడం జరుగుతున్నదని తెలిపారు. అంతేకాక శ్రీశైలం సాగర్ ప్రాజెక్టు నుండి వచ్చే వరదను దృష్టిలో ఉంచుకుని నీటి విడుదల ఉంటుందశని తెలిపారు. అందువల్ల నాగార్జునసాగర్ దిగువ ప్రాంతంలో ఉన్న ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కింది భాగంలోని ప్రజల ఆస్తి నష్టం ప్రాణ నష్టం వంటివి జరగకుండా సంబంధిత మండలాల, గ్రామాల అధికారులందరూ చర్యలు తీసుకోవాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రభుత్వ విప్ బీర్ల సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన కల్లూరి శ్రీనివాస్ రెడ్డి

రాజపేట,ఆగస్టు4 (నిజంచెపుతాం)

రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కల్లూరి శ్రీనివాసరెడ్డి ఆదివారం ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజపేట మండలం అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్,కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్,యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గడిపల్లి శ్రవణ్ కుమార్,రఘునాథపురం అధ్యక్షులు బింగి రమేష్, యువజన విభాగం నాయకులు బల్లయాదేశ్, కలకుట్ల సంపత్,కటకం,గణేష్, బల్లమహేష్,చల్లూరు చిన్నపోచయ్య, కిరణ్, భాను మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 04(నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం భువనగిరి పట్టణ కేంద్రంలోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సంప్రదాయం ప్రకారం ఆలయ డైరెక్టర్ మురళి కృష్ణ అర్చకులతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం అందజేశారు. స్వామి వారి చిత్రా పటం లడ్డు ప్రసాదం ఆలయ డైరెక్టర్ మురళి కృష్ణ అందజేశారు. ఆ తర్వాత ఆంజనేయ స్వామి వారిని, జలనారాయన స్వామివారిని,కళ్యాణ మండపాన్ని, సందర్శించారు. తిరుపతి తరహాలో భువనగిరి స్వర్ణగిరి ఆలయంలో ఆధ్యాత్మికం ఉట్టిపడేలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి లో ఘనంగా స్నేహితుల దినోత్సవం వేడుకలు.



పిల్లలు పెద్దలు మహిళలకు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టుకొని శుభాకాంక్షల...పరంపర.

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 4నిజం చెపుతాం

అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆనందాన్ని పంచేది...అనుబంధాన్ని పెంచేది..మల్లెల కన్నా తెల్లనిదిమంచు కన్నా చల్లనిది..బాధల నుంచి విముక్తి కలిగించేదిమానవ విలువలను తెలిపేది...ఈ ప్రపంచంలో ఎంతో విలువైనదిస్నేహం ఒక్కటే. అనే గ్రామాల్లోని పెద్దలు చిన్నలు యువత ఒకరి కొరకు శుభాకాంక్షలు తెలుపుతూ, మిఠాయిలు పంచుకుంటూ ఫ్రెండ్షిప్ బ్యాండ్లను కట్టారు. ఏది ఏమైనా ఈ ప్రపంచంలో డబ్బుతో వెలకట్టలేనిది ఒక స్నేహం మాత్రమే అని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వస్త్ర వ్యాపార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలతో పునీతమైన ఎర్రజెండ




సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

మఠంపల్లి ఆగస్టు 4 (నిజం చెపుతాం)

అమరవీరుల అసమానత్యాగాలతో ఎర్రజెండా పునీతమైనదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు

ఆదివారం నాడు మఠంపల్లి మండల కేంద్రంలో జరిగిన సిపిఐ పార్టీ మండల స్థాయివిస్తృత నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా 100 సంవత్సరాల నాడు భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని, నాటి నుంచి నేటి వరకు పేద మధ్య తరగతి వర్గాల ప్రజల హక్కుల కోసం ఉద్యమిస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని ఆయన అన్నారు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడి 8 నెలలే అయినప్పటికీ జిల్లాకు చెందిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోట్లాది రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధిని ఉరకలు పెట్టిస్తున్నారని, గత ప్రభుత్వంలో హుజూర్నగర్ ,కోదాడ నియోజకవర్గం లో ప్రధాన రహదారులు అద్వాన్న స్థితికి చేరుకున్న సందర్భంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జిల్లా సమగ్ర అభివృద్ధి చేయాలని పాదయాత్రలు ఇంటింటి ప్రచారాలు నిర్వహించి స్థానిక శాసనసభ్యులకు మెమొరండం ఇచ్చినప్పటికీ ప్రయోజనం చేకూరలేదని, ఈ రెండు నియోజకవర్గాలకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు తమ ఆస్తులను ఇబ్బడి ముబ్బడి గా పెంచుకున్నారే తప్ప నియోజకవర్గం అభివృద్ధి పట్ల శ్రద్ధ చూపలేకపోయారని ఆయన విమర్శించారు.

అలాగే రెండు లక్షల రుణం రైతు రుణమాఫీ పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తున్న తీరు అభినందనీయమని, అయితే అనేక లోపాలతో ఇంకా రుణమాఫీ కాని అతి పేద రైతులు ఆందోళనలతో అధికారుల చుట్టూ బ్యాంకుల చుట్టూ తిరిగినప్పటికీ ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని అధికారులు మొఖం చా టేస్తున్నారని, వెంటనే ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో రుణ మాఫీ జరిగేలా ఎలాంటి షరతులు లేకుండా చూడాలని రుణమాఫీ రైతులు అందరికీ అందించాలని ఆయన కోరారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి ధూళిపాళధనుంజయ నాయుడు మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేసినందున మైనర్ రిపేర్లు త్వరితగతిన పూర్తి చేసి చివరి భూములకు నీళ్లు చేరేలా చూడాలని స్థానిక కంపెనీలలో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారికి కావలసిన నైపుణ్యం ప్రభుత్వమే శిక్షణ ఇవ్వాలనిఆయన కోరారు.

మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య మండలపార్టీ కార్యక్రమాలను,భవిష్యత్తు పోరాట కార్యక్రమాలను వివరించారు సమావేశానికి పుట్టూరు కోటిరెడ్డి అధ్యక్షత వహించాగా పార్టి సీనియర్ నాయకులు దాశరధి రామకృష్ణ, ఎస్.కె చాంద్, అమరారపు వెంకటయ్య, అమరారపు సైదులు, ఆలీబాబా, సంధిగళ్ళ చిన్న జాన్, సంధిగళ్ళ పెద్ద జాన్,షేక్ ఖాజాఅమరారపు మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కిరాణ ఫ్యాన్సీ అసోసియేషన్ అధ్యక్షులుగా వెన్న రాంచంద్రారెడ్డి ఎన్నిక



సూర్యాపేట ఆగస్టు 4 నిజ చెపుతా%శీ

%సూర్యాపేట పట్టణ కిరాణ ఫ్యాన్సీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం నాడు స్థానిక కిరణా ఫ్యాన్సీ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. కమిటీ నూతన అధ్యక్షులుగా వెన్న రాంచంద్రారెడ్డి ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి గా పాలవరపు నర్సింహ రావు, కోశాధికారి గా చల్లా విశ్వనాధం ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అసోసియేషన్ గౌరవఅధ్యక్షులు గా వెంపటి రమేష్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా వెంపటి పురుషోత్తం, ధా0డ్గే సుభాష్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వెన్న రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ తన ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. కిరాణ ఫ్యాన్సీ వర్తకుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. మిగిలిన కమిటీని త్వరలోనే నియమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత కమిటీ అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మినారాయణ గౌరవ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ పెద్దసంఖ్యలో వ్యాపారులు పాల్గొన్నారు.

# పార్టీ మారితే శాసన సభ సభ్యత్వం రద్దు కావలసినదే :సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక డిమాండ్




సూర్యాపేట్ ఆగస్టు4 నిజం చెపుతా%శీ

%పార్లమెంట్ సభ్యులకు కానీ, శాసన సభ్యులకు కానీ తమను గెలిపించిన పార్టీకి రాజీనామా సమర్పించే స్వేచ్ఛ ఉండాల్సిందే కానీ,రాజీనామా చేస్తే శాసన సభ్యత్వం రద్దు కా బడాల్సిందే నని,తిరిగి ప్రజల చేత ఎన్నుకోబడాల్సిందేనని సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్,న్యాయవాది ఎల్ భద్రయ్య అన్నారు. ఈ రోజు డిటిఎఫ్ జిల్లా కార్యాలయం లో జరిగిన చర్చా ఘోష్టిలో అయన మాట్లాడుతూ పార్టీ పిరాంపుల నిరోధక చట్టంలో ఉన్న లొసుగులను ఉపయోగించుకుని వేరే పార్టీ %మీూా, వీూ% లను కొనుగోలు చేసి కొన్ని పార్టీలు నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నాయని,దీని వలన ప్రజలలో ప్రజాస్వామ్యం పట్ల ఆసక్తి తగ్గిపోయిందని ఇది ప్రజాస్వామ్యనికి మంచిది కాదు అన్నారు.పార్టీ పిరాంపుల చట్టం పై నిర్ణయాధికారం స్పీకర్ కు కాకుండా న్యాయవ్యవస్థకు ఉండాలన్నారు. నిర్ణయం వె లువరించడానికి 15రోజుల గరిష్ట కాలపరిమితి విధించాలి అన్నారు. 2/3వంతులు సభ్యులు పార్టీ మారితే పార్టీ పిరాంపు కాదు అనే నిభందన తొలగించాలి అన్నారు.పార్టీ పిరాంపుల చట్టంలో పారదర్శకత కోసం పౌర, ప్రజాస్వామిక సంఘాలు ప్రజలతో కలిసి ఉద్యమించాలి అన్నారు. ఈ చర్చ కార్యక్రమంలో కో కన్వీనర్ రేపాక లింగయ్య, సభ్యులు కె యోగానంద్, జి. ఆనంద్ భాస్కర్, షేక్ ఉమర్, అబ్దుల్ కరీం, నారబోయిన వెంకట్ యాదవ్, చామకూరి నర్సయ్య,నాగేందర్ నాయక్,పేరం దేవేందర్, యనగందుల వెంకటనారాయణ, ఎం. డి. ఫసల్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ ఎదురుగా స్నేహితుల దినోత్సవం సందర్భంగా...



సూర్యాపేట ఆగస్టు 4 నిజ%శీ% చెపుతా%శీ

% వీర్లపాటి వెంకటేశ్వర్లు (%ఎూా%) జ్ఞాపకార్థం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి

# తుంగతుర్తిలో ఆర్యవైశ్య మహిళల గోరింటాకు సందడి



తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 4 నిజం చెపుతాం

ఆషాడ మాసం గోరింటాకు సందడి కార్యక్రమంలో భాగంగా తుంగతుర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళలు లక్ష్మీదేవి వద్ద సాక్షాత్తు గోరింటాకులు తీసుకుని వచ్చి పూజలు చేస్తూ గోరింటాకును మెత్తగా నూరి, చేతులకు పెట్టుకొని ఆటలు ,పాటలు పాడుతూ తమ కుటుంబ సభ్యులు ఎల్లవేళలా ఆరోగ్యం ,అష్టైశ్వర్యాలతో నిండి ఉండాలని లక్ష్మీదేవిని కోరుకుంటూ పూజా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు తల్లాడ సూర్యకళ తల్లాడ పద్మ ఓరుగంటి సుశీల సామావినోద, భాగ్యలక్ష్మి, తప్సి పద్మ, విజయ, పోలవరపు సరస్వతి, తాళ్లపల్లి విజయలక్ష్మి, ఈగ కవిత, తోట సులోచన, ఓరుగంటి దీప్తి .వెలుగు కవిత, తదితర మహిళలు పాల్గొన్నారు.

# కురవదాయే వర్షం...లేదయ్యో జలం... ఆందోళనలో రైతులు జనం



పెన్ పహాడ్ ఆగస్టు 4 నిజం చెపుతాం:

సాధారణంగా జూలై చివరి కల్లా చెరువులు నీటి నిల్వలు పెరుగుతాయి. వర్షా బావ పరిస్థితుల వల్ల ఈ ఏడాది జూలై నెల ముగిసినప్పటికీ చెరువుల్లో నీటి జాడలు కనిపించడం లేదు గ తేడాది సూర్యాపేట జిల్లాలోని కొన్ని మండలాలలో మారుమూల ప్రాంతాలకు కాళేశ్వరం జలాలతో గతేడాది చెరువులు నింపినారు ఈ సంవత్సరం కాలేశ్వరం జలాలు నీరు లేకపోవడంతో పూర్తిస్థాయి కుంటల్లో చెరువుల్లో వాగుల్లో నీటి నిలువలు లేకపోవడంతో వేసేందుకు వరి నార్లు సిద్ధం చేసిన రైతులు ఇప్పుడు నీరు సరిపడా లేక ఆందోళన చెందుతున్నారు సూర్యాపేట జిల్లాలోని వివిధ మండలాలలో పెన్ పహాడ్ , చీవ్వ%శీ%ల, మోతే, మండలంలలో చెరువుల్లో నీరు పూర్తిగా లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు పెన్ పహాడ్ మండలంలో ధర్మాపురం, భక్తాలాపురం, చీదెళ్ల, దూపాడు, లింగాల, మల్కాపురం, ముకుందాపురం, తంగిళ్ళగూడెం, గారెకుంటా తండ, చిన్న సీతారాం తండా, నూర్జంపేట తండా, జల్మల్కుంట తండ, గూడెపుకుంట, గుడిబండ తండాలు తండా ఇలా ఎన్నో చెరువుల్లో నీటి జాడ లేకపోవడం గమనార్యం ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు రైతులను ఆదుకోవాలని గత ఏడాది కూడా ఇదే పరిస్థితి లు ఉండటం అన్నదాతకు ఆందోళన కలిగిస్తుంది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో పూర్వ ప్రెసిడెంట్ లకు సన్మానం



ఘనంగా స్నేహితుల దినోత్సవం వేడుకలు

సూర్యాపేట్ ఆగస్టు 4 నిజం చెపుతా%శీ

%వాసవి కపుల్స్ క్లబ్ సూర్యాపేట ప్రెసిడెంట్ బుద్ధ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నందు వాసవి కపుల్స్ క్లబ్ పూర్వ ప్రెసిడెంట్ లను ఘనంగా సన్మానించారు పూర్వ ప్రెసిడెంట్ లు గుడుగుంట్ల విద్యాసాగర్ మిట్టపల్లి రమేష్ రాచకొండ శ్రీనివాస్ జూలకంటి నాగరాజు తొనుకునూరి సంతోష్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు స్నేహితుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ ట్రెజరర్ కలకోట లక్ష్మయ్య క్యాబినెట్ సెక్రటరీ పబ్బతి వేణుమాధవ్ కపుల్స్ క్లబ్ సెక్రటరీ పోలిశెట్టి ఉమేష్ ట్రెజరర్ బుద్ధ భాను తేజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ బుద్ధ శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామనిగత ఎనిమిది నెలల నుండి సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద ప్రతి రోజు ఉదయం రోగులకు అల్పాహారం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. వారి తండ్రి జ్ఞాపకార్థం గత ఎనిమిది నెలల నుండి ప్రతి నెల అమావాస్య రోజున అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## కొత్త రేషన్ కార్డుల జారీకి కసరత్తు



పెన్ పహాడ్ ఆగస్టు 4 నిజం చెప్తా%శీ:

%పెన్ పహాడ్ మండలంలో వివిధ గ్రామాలలో పదేళ్లుగా పేదలు కనీసం రేషన్ కార్డుకు కూడా నోచుకోలేదు. ఎన్నో పర్యాయాలు రేషన్ కార్డుల ప్రక్రియ మొదలవుతుందని ఆశపడి భంగపడ్డారు. ఎంతో మంది కుటుంబాలు రేషన్ కార్డులు కూడా నోచుకోలేని పరిస్థితి ఏర్పడింది అని ప్రజలు ఆరోపిస్తున్నారు

దాంతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు కసరత్తు నిర్వహిస్తుంది. ఇప్పటికే కొన్ని సంక్షేమ పథకాలు కూడా ప్రారంభమయ్యాయి. మరిన్ని పథకాలు కూడా ప్రారంభించేందుకు సిద్ధమైంది. అన్నింటికీ కూడా రేషన్ కార్డు ని ప్రామాణికంగా తీసుకోనున్నారు.గ్రామాలలో రేషన్ కార్డు లేని పేదలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఇటీవల క్యాబినెట్ సమావేశంలో అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డును అందించాలని నిర్ణయించింది. రేషన్ కార్డుతో పాటు ఆరోగ్యశ్రీ కార్డును కూడా అందించేందుకు కసరత్తు నిర్వహిస్తుంది. రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు గాను క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది.

క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయం మేరకు రేషన్ కార్డులతో పాటు ఆరోగ్యశ్రీ కార్డులను కూడా జారీ చేయనున్నారు. ఇటీవల ప్రజా పాలన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల కుటుంబాలు రేషన్ కార్డు కోసం దరఖాస్తులు చేసుకున్నారు. కాగా మరిన్ని దరఖాస్తులు కూడా వచ్చే అవకాశం ఉంది. అందుకు గాను అర్హులైన పేదలందరికీ కూడా తెల్ల రేషన్ కార్డును అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమైంది.ఇదిలా ఉండగా రాష్ట్రవ్యాప్తంగా అనర్హులకు కూడా తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. ఆస్తులు, బంగ్లాలు, కార్లు ఐటి చెల్లించే వారికి కూడా తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. కాగా ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను జారీ చేసేముందు పాత రేషన్ కార్డుల వెరిఫికేషన్ కూడా చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది.

పాత రేషన్ కార్డులలో అనర్హులను తొలగించి కొత్త రేషన్ కార్డుల జారీలో అర్హులను చేర్చే అవకాశం ఉంది. కొత్త రేషన్ కార్డులకు సొంత బంగాళా, కారు, ఐటి చెల్లించే వారికి తెల్ల రేషన్ కార్డు వచ్చే అవకాశాలు లేవు. నిజమైన పేదలకే తెల్ల రేషన్ కార్డులు రానున్నాయి అని శాసనసభలో పౌరసరఫరాల శాఖ మాత్యులు నల మాద ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించిన విషయం విధితమే.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మద్దిరాల ఆగస్టు 4 నిజం చెపుతాం

సూర్యాపేట : రెండు దశాబ్దాల తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఒకే వేదికపై వచ్చి ఆదివారం కలిశారు.మద్దిరాల మండలం గుమ్మడివెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులందరూ కలిసి జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు.నాటి విద్యార్థులందరూ ఒక చోటికి చేరి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.తమ స్నేహానుబంధం, నాటి గురువులతో తమకున్న అనుబంధాన్ని, విద్యార్థి దశలో తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు చెప్పి ప్రయోజకులను చేసిన గురువులను ఘనంగా సన్మానించారు.అనంతరం వినోద కార్యక్రమాలతో ఉల్లాసంగా గడిపారు.ఈ వేడుకల్లో నాటి ఉపాధ్యాయులు పబ్బతి వెంకటేశ్వర్లు, బి.హనుమంతరావు, కె.సత్తయ్య, ఆర్.శ్రీధర్ రెడ్డి, ఎం.ప్రకాష్, రామచంద్రయ్య, వెంకన్న, అంజయ్య, కిరణ్, పూర్వ విద్యార్థులు కోట దామోదర్, బొలిశెట్టి శ్రీకాంత్, రుద్ర శ్రీనివాస్,గుణగంటి శ్రీనివాస్,సురేందర్ పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి



పెన్ పహాడ్ ఆగస్టు 4 నిజం చెపుతాం:

మండల పరిధిలో దుబ్బగూడెం గ్రామం లో ఇటీవల మృతి చెందిన సంకరమద్ది నారాయణమ్మ సంకరమద్ది మణెమ్మ ఏదుల వెంకటరెడ్డి నారాయణ వీరమ్మ వారి కుటుంబ సభ్యులను పరమావశించిన మాజీ మంత్రివర్యులు సూర్యాపేట కాంగ్రెస్ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుటుంబాలకు ఎటువంటి ఆపద వచ్చిన పార్టీ తరఫున ఆదుకుంటామని మృతుల కుటుంబాలకు కూడా ఆదుకుంటామని ఆయన అన్నారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ ప్రవీణ్ రెడ్డి ,మాజీ ఎంపీపీ మండల జ్యోతి పిచ్చయ్య వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. కుటుంబ సభ్యులు నారాయణ పాపిరెడ్డి శేఖర్ రెడ్డి, ఏదుల కలమ్మ సంకరమద్ది కృష్ణారెడ్డి సంకరమర్ది అమృత రెడ్డి మధుసూదన్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి వీరికిప్రగాఢ సానుభూతి తెలియజేసినారు ఈ కార్యక్రమం నారాయణ కృష్ణారెడ్డి, సంకర మద్దిసుధీర్ రెడ్డి, దామోదర్ రెడ్డి ,ఏదుల రామ్ రెడ్డి, రేఖ ఇంద్రయ్య ,సంకరమర్దిజగ్గారెడ్డి, సుదర్శన్ రెడ్డి, సంకర్మద్ది నారాయణరెడ్డి, నూక లింగయ్య ,ఏపూరి నగేష్, మీసాల ఇంద్రయ్య, బూరుగు వెంకటయ్య, ఒగ్గు దేవయ్య, మీసాల సోమయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా మూడు లారీల పట్టివేత



కోదాడ, ఆగస్టు 4 (నిజం చెపుతాం)

కోదాడ మండలం పరిధిలోగల చిమిర్యాల క్రాస్ రోడ్డు వద్ద తెల్లవారుజామున అక్రమంగా దొంగతనంగా ఎలాంటి అనుమతి లేకుండా ఆంధ్రా నుంచి తెలంగాణకు ఇసుకను తరలిస్తున్న మూడు లారీలు కోదాడ రూరల్ పోలీస్ వారు పట్టివేత వీటి వివరాలు(1)లారీ నంబర్ ఏపీ-39-టిబి-4248 (2) ఏపీ-26-టీజే-0269 (3) ఏపీ- 16-టిక్యూ-2272 1.డ్రైవర్ షేక్ రసూల్ తండ్రి దావూద్ ఓనర్ షేక్ అఫ్రోజు తండ్రి రహీం సాహెబ్ 2. తాటికొండల్ రావు తండ్రి రామ బిక్షం, ఓనర్ పాములపాటి సీతా రామయ్య తండ్రి వెంకటేశ్వర్లు, 3. డ్రైవర్ ఓనర్ షేక్ మహమ్మద్ రఫీ తండ్రి జాను, ఈ మూడు లారీల పై కేసు నమోదు చేయడం జరిగింది. ఎవరైనా అనుమతి లేకుండా ఇసుకను దొంగతనంగా అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడును కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి.

## కొప్పుల వేణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు:లిలి



సూర్యాపేట ఆగస్టు 4 నిజ%శీ% చెపుతా%శీ :

%సూర్యాపేట పబ్లిక్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీ కొప్పుల వేణారెడ్డి గారిని నేడు సూర్యాపేటలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన అడ్డగూడూరు మండల కాంగ్రెస్ నాయకులు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వల్లంభట్ల రవీందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు గూడేపు నాగరాజు, కప్పల రాజేష్, మారిశెట్టి మల్లేష్, బైరెడ్డి సందీప్ రెడ్డి, పూలపల్లి రాజశేఖర్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుంది



సూర్యాపేట్ ఆగస్టు 4 నిజం చెపుతా%శీ% న్యూస్

మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి

సూర్యాపేట: క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో చదరంగం క్రీడాకారులను రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అభినందించారు. సూర్యాపేట నుండి ముగ్గురు అంతర్జాతీయ ఫీడ్ రేటెడ్ క్రీడాకారులు ఒకరు అంతర్జాతీయ, ఇద్దరు జాతీయ స్థాయికి ఎదగడం హర్షనీయమం అన్నారు .అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసిన కోచ్ అనిల్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు . అన్రేటెడ్ ప్రిన్సెస్ ఆఫ్ ది వరల్డ్ 2023 గెలుచుకున్న రాడికల్ చెస్ అకాడమీ క్రీడాకారిని దివ్య భవానిని అభినందించారు. బుద్ధ బెస్ట్ హంగేరీ లో జరిగే ఒలంపియాడ్ 2024లో బహుమతులు బహుమతి అందుకోనున్న బాలికకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయికి ఎంపికైన ఎర్రోజు రమ్యశ్రీ కప్పల ఇందిరా అభినందనలు తెలియజేశారు ఈ క్రీడాకారులు మరెన్నో విజయాలు సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు దామిడి రమేష్ రెడ్డి, నల్ల సురేష్ రెడ్డి మల్లేశ్వరరావు కోచ్ అనిల్ కుమార్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు

## స్నేహితుల దినోత్సవం సందర్భంగా..




సూర్యాపేట్ ఆగస్టు 4 నిజం చెపుతా%శీ

% వైట్ హౌస్ లో మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ గార్లకు శుభాకాంక్షలు తెలిపిన కృష్ణానగర్ కాలనీ వాసులు

## నిప్పుల కుంపటిని నెత్తిన మోస్తూ..



సూర్యాపేట ఆగస్టు 4 నిజం చెపుతా%శీ

%ప్రశ్నల కొడవండ్లను దోపిడి దొంగలపై విసురుతూ.. సమాజం కోసం సమస్యలు ఎన్నైనా మోస్తూ..


సావుతో సంసారం చేస్తూ..

ప్రజల పక్షమై.. న్యాయమే లక్షమై..

త్యాగాల తొవ్వలో తనకంటే ముందు వరసలో ఉన్న వీరులను స్మరించుకుంటూ వారి ఆశయాలకు, ఆచరణకు నిలువెత్తు రూపమై, సాక్షమై కొట్లాడుతున్న రెవల్యూషన్ స్టార్ సుక్కరాంనర్సన్నగారు మైకెల్ శ్రీనన్న గారి ఆహ్వానం మేరకు ఈ రోజు ఎన్నో త్యాగాలకు, పోరాటాలకు పురుడువోసిన గడ్డ సూర్యాపేట జిల్లా కేంద్రానికి విచ్చేయడం జరిగింది

జిల్లా కేంద్రంలో ఉన్న డా: బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాలకు బహుజన బంధువులతో కలిసి పూల మాలలు వేసి స్మరించుకోవడం జరిగింది, వారి ఆశయాలను సాధిస్తాం అని తెలిపారు.ఈ సందర్భంగా దిక్కార స్వరం సుక్కబిరాంనర్సన్న గారి మీడియ మిత్రులతో మాట్లాడుతూ ఎన్నో త్యాగాలకు, విప్లవాలకు పురుడుపోసిన సూర్యాపేట జిల్లా చరిత్రను ఒక నెల రోజుల వ్యవదిలో పాట రూపకంగా రూపొందించి సమాజానికి అందిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైకెల్ శ్రీనన్న గారు, మరియు బహుజన బంధువులు దేశగాని ఉదయ్, పిడమర్తి కళ్యాణ్, గంట బిక్షపతి, పోలేపాక నవీన్, పిడమర్తి అఖిల్, శివ, గజానబోయిన సన్ని, ఆరె ప్రశ

## సులభ్ కాంప్లెక్సుకు తాళం



నేరేడుచర్ల, ఆగష్టు 4: నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల పట్టణంలో ఉన్న సులభ్ కాంప్లెక్స్కు తాళం పడింది. ఎట్టకేలకు ఎన్ఎస్పీ అధికారులు ధైర్యం చేసి తాళం వే యగలిగారు. గత కొన్నేళ్లుగా ఆర్-3 కాల్వలోకి డ్రైనేజీ పెట్ టి సులభ్ కాంప్లెక్స్లోని మరుగుదొడ్ల మలం అంతా అందులోకి వదులుతున్నారు. కొన్నేళ్లుగా పలు సార్లు రైతులు అధికారులకు న్నవించినా పట్టించుకోలేదు. పరిసర ప్రాంత వాసులు కంపు కొడుతున్నాయని మొత్తుకున్నా వినలేదు. ఆర్-3 కాల్వకు నీరు వస్తుండడంతో పేరుకు పోయిన త్తను తొలగిస్తుండగా దుర్వాసన వస్తుండడంతో ఎస్పీ సిబ్బంది, అధి కారుల ఆదేశాను సారం తాళం శారు. రెండు సంవత్సరాలుగా సెప్టిక్ ట్యాంకు తోడకుండా మొత్తం కాల్వలోకే వదులుతుండడంతో సమస్య తీవ్రంగా మారింది. సులభ్ కాంప్లెక్సు నిర్వాహకులు ఆదివారం మధ్యాహ్నం తాళం తీసి సులభ్ కాంప్లెక్స్ నడుపుతుండగా ఎన్ఎస్పీ అధికా రుల దృష్టికి రైతులు తీసుకు వెళ్లారు. మున్సిపల్ అధికారులు సెప్టిక్ ట్యాంకు క్లీన్ చేసేందుకు తాళం తీశారని, వెంటనే వేస్తామని చెప్ పారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడ్డి వెంటనే సులభ్ కాంప్లెక్స్కు తాళం వేయించారు.

కమీషనర్ అశోర్రెడ్డి వివరణ:- సులభ్ కాంప్లెక్స్ తాళం వేశామని, రెండు సంవత్సరాలుగా సులభ్ కాంప్లెక్స్ సెప్టిక్ ట్యాంకు శుభ్రం చేయలే దని తెలిసిందని సాగర్ కాల్వలోకి మురుగు పైప్ లైన్ పెట్టారని అది మార్చి కాల్వలోకి రాకుండా చేస్తేనే తిరిగి అనుమతిస్తామని అన్నారు.

## సాగర్ ఆయకట్టు జల కళ తో రైతుల ఆనందం



నెరేడుచెర్ల ఆగస్టు 4 నిజం చెపుతాం న్యూస్:

సాగర్ ఆయకట్టు ప్రాంతమైన నేరేడుచర్ల పాలకీడు గరిడేపల్లి ప్రాంతాల్లో వ్యవసాయమే ఆధారంగా జీవించే రైతులు రైతులు గత సంవత్సరం ఖరీఫ్, రభీ లో సరైన వర్షపాతం నమోదు సాగర్ ఎడమ కాల ద్వారా నీటి విడుదల కాకపోవడంతో కేవలం బావల ద్వారా అనే పంటలు పంటలు పండించే ప్రయత్నం చేసి కొందరు నష్టపోయి నష్టపోయి ఇబ్బంది పరిస్థితుల్లో ప్రస్తుత ప్రస్తుత ఖరీఫ్ కురవడం కాలువలు ఈసారైనా వస్తాయో లేదో వ్యవసాయం సాగుతుందో లేదో అని ఆవేదంలో ఉన్న రైతులకు లక్షల్లో సాగర్ కి నీరు రావడం ఎడమ కాలవ ద్వారా నీటిని విడుదల చేయడంతో తినాల్ ద్వారా పొలాల వద్దకు నీరు దరి చేరుతుండడంతో రైతుల ఆనందానికి అవధులు అవధులు లేకుండా పోయాయి.

సాగర్ నీటిమట్టం పూర్తిస్థాయిలో నిండుతుండటంతో ఖరీఫ్, రబీ పంటలకి ఒక డోకా లేదన్న ఆనందంలో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమంలో విజయవంతం చేయడం కోసం టిఎమ్ఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు



సూర్యాపేట్ ఆగస్టు 4 నిజం చెపుతాం

ఇటుక రాజు మాదిగ గారి నాయకత్వం లో ఢిల్లీ బయలుదేరిన సూర్యాపేట జిల్లా టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మరియు జిల్లా నాయకులు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాష పంగు సత్యం మాదిగ, రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవీందర్ మాదిగ, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ మరియు సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ శంకర్ మాదిగ, జిల్లా కార్యదర్శి మామిడి సైదులు మాదిగ గారు జిల్లా సహాయ కార్యదర్శి ములకలపల్లి కాటయ్య మాదిగ, జిల్లా నాయకులు ఒగ్గ వెంకన్న మాదిగ,ఒగ్గ రాజు,మామిడి శ్రావణ్, ములకలపల్లి కృష్ణ, యాతాకుల బిక్షం, తిప్పర్తి సతీష్ , కొండ రవి,

## అనంతలో ఎక్సైజ్ పంజా



నిజాం చొప్పు అనంతపురం పట్టణం రిపోర్టర్ నాగేంద్ర ఆగస్ట్ 4 అనంతపురం శనివారం సాయంత్రం %బాజుదీ% స్టేషన్ పరిధిలో ఆత్మకూరు మండలం వేపచర్ల ఎగువ తాండ లో నాటుసారా తయారీ కి పనికివచ్చు 250 లీటర్లు బెల్లపు ఊటను ధ్వంసం చేయడం జరిగింది .మరియు2) శనివారం రాత్రి అనంతపురం రూరల్ మండలం కట్టక్రిందపల్లి క్రాస్ వద్ద %ఖుయిఖ% ఘోష్ కాలనీ కి చెందిన వడ్డే ధనుంజయ (36) అనే వ్యక్తి ని %ఖుతీతీవర్% చేసి అతని నుంచి కర్ణాటక మద్యం 576 %ఒవ్తీఖు% పాకెట్స్ మరియి ఒక బజాజ్ పల్సర్ ద్విచక్ర వాహనాన్ని స్వాదీనం చేసుకోవడం జరిగింది, .ఈ దాడులలో అనంతపురం %బాజుదీ% ఇంటలిజెన్స్ సిబ్బంది, మరియు అనంతపురం స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేతనాలు ఎప్పుడొచ్చెనో ?

- -నెలలుగా డ్వామా ఉద్యోగుల నిరీక్షణ
- -వైకాపా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించని ఫలితం



ఏలూరు ఆగస్టు 4 (నిజం పత్రిక ప్రతినిధి): జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ఉద్యోగులకు వేతనాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది. గత వైకాపా ప్రభుత్వం బడ్జెట్ ని కే టా ం ు ు ం చ డ ం లో అనుసరించిన అస్తవ్యస్త విధానంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. అదనపు బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేసినప్పటికీ నిధులు చేయకపోవడంతో సిబ్బందికి గత ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి వేతనాలు అందరి పరిస్థితి నెలకొంది జూలై నెలలోనూ జీతాలు అందే పరిస్థితి లేదు. గత ప్రభుత్వం జూలై నెల వరకు బడ్జెట్ కేటాయించిగా జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో వేతన బకాయిలు ఉండటంతో వాటికి సర్దుబాటు చేశారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని అదనపు బడ్జెట్ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదు. ఫలితంగా డ్వామా ఉద్యోగులు మూడు, నాలుగు నెలలకు ఒకసారి జీతాలు అందుకుంటున్నారు.

### నేరుగా నిధులు విడుదల చేసే పరిస్థితి లేక..

ప్రతి మూడు నెలలకు ఓసారి ప్రభుత్వం గ్రాంట్ ని విడుదల చేస్తుంది. అదికూడా నాలుగో నెలలో విడుదల చేస్తుండడం.. అంతకు ముందున్న బకాయిలను చెల్లిస్తుండడంతో సమస్య ఎదురవుతోంది. ఓటర్ అకౌంట్ బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడంతో నేరుగా నిధులు విడుదల చేస్తే పరిస్థితి లేదు. దాంతో డ్వామా ఉద్యోగులు కుటుంబాల నిర్వహణ కట్టెల కోసం ప్రైవేటు వ్యక్తులు, సూక్ష్మ రుణసంస్థల నుంచి వడ్డీలకు అప్పులు తీసుకుంటున్నారు. గీతం వచ్చినా .. పాత బకాయిలు చెల్లించేందుకే ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ని గత నెల జూన్ 26న ఉద్యోగ సంఘాల నాయకులు కలసినప్పుడు వేతనాల పెండింగ్ గురించి చెప్పారు. ఒకటవ తేదీన జీతాలు రాకుంటే పరిస్థితి ఎలా ఉంటుందో? తనకు తెలుసని, మీకు ఈ నెలకు ఆనెలలో ఒకటో తేదీన జీతాలు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. రోజులు గడుస్తున్న వేతనాలకు సంబంధించి కదలిక లేకపోవడంతో ఉద్యోగులు మరోసారి ఉపముఖ్యమంత్రిని కలిసే యోచనలో ఉన్నామని ఉద్యోగ సంఘం నాయకుడు ఒకరు నిజం పత్రికకు తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగులకు వేతనాల సమస్యలను పరిష్కరించి 010 పద్దు నుంచి వేతనాలు విడుదల చేయాలని కోరతామని వివరించారు.

## మార్నింగ్ స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం



కానిస్టేబుల్ కృష్ణమూర్తి సేవలకు స్నేహితుల సన్మానం

పార్వతీపురం ఆగస్టు 4, (నిజం చెపుతాం ప్రతినిధి) : స్నేహపూర్వక మనస్తత్వం కలిగిన వారే సేవా భావాన్ని కలిగి ఉంటారని నోబెల్ వాకర్స్ క్లబ్ గవర్నర్1 జె. నారాయణస్వామి, మార్నింగ్ స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు పోల సత్యనారాయణ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మార్నింగ్ స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో పాల్గొన్న వారు ముందుగా ఒకరికొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కొమిరి కృష్ణమూర్తి ని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి సేవలు గురించి వివరిస్తూ తన నెల జీవితంలో పదివేల రూపాయలు ప్రతినెల సేవా కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తూ దళిత గిరిజన కాలనీలో పేదలకు వృద్ధులకు మహిళలకు నిత్యవసర వస్తువులు దుస్తులు సమకూర్చడం ఆయన సేవా దృక్పథానికి పరాకాష్ట అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ నోబుల్ వాకర్స్ క్లబ్ గవర్నర్ ఇందుపూరు గున్నేష్, మార్నింగ్ స్టార్ వాకర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు మంత్రి రవికుమార్, గౌరవ సలహాదారు నాగు కాకిముక్కల, ఉపాధ్యక్షులు వి చిన్నారావు, కార్యదర్శి ఉమామహేశ్వరరావు, కోశాధికారి మీసాల శ్రీధర్, సభ్యులు మార్కండేయులు, సోమేశ్వరరావు, ఆర్ సత్యనారాయణ, మహాపాత్రుని శ్రీనివాసరావు, ఎస్ గౌరీ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## మామూళ్లకు ఒత్తిడి



ఏలూరు ఆగస్టు 4 (నిజం పత్రిక ప్రతినిధి) : ప్రభుత్వ మారినా నగరపాలక సంస్థ పాలకవర్గంలోని కొందరు ప్రవర్తనలో మార్పు రాలేదు. అవినీతి అక్రమాలకు అలవాటు పడిపోయి ఇప్పటికీ పాత పద్ధతి నుంచి బయటపడటం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొద్ది రోజులు స్టబ్దుగా ఉండి మళ్లీ నెలవారి మామూళ్ళు దండుకుంటున్నారు. అధికారులపై ఒత్తిడి చేస్తున్నారు. ఆ బాధ భరించలేని కొందరు అధికారులు బదిలీపై వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. మామూలు కోసం నగరపాలక సంస్థ పాలక పక్షంలోని ఓ ప్రజా ప్రతినిధి కుటుంబ సభ్యుడి వేధింపులు తిరిగి మొదలైనట్లు చెబుతున్నారు. నగరపాలక సంస్థ పాలక పక్షంలోని ఓ ప్రజా ప్రతినిధి క్షేత్రస్థాయి అధికారి ఒకరికి ఫోన్ చేసి'ఏమండీ... ప్రభుత్వం మారింది కానీ ఇప్పటికీ మేమే ముఖ్య ప్రజా ప్రతినిధులం గుర్తించుకోండి'అంటూ హెచ్చరించారు. ఆ తరువాత తన కుటుంబ సభ్యుల నుంచి పలువురికి ఫోన్లు వెళ్ళినట్లు చెబుతున్నారు. చేసేది లేక సొమ్ము సమర్పించుకున్నట్లు సమాచారం. కొన్ని విభాగాలపై దృష్టిలిఆర్థిక లావాదేవీలతో ముడిపడిన విభాగాలు, ఫోకల్ పోస్టుల్లో అధికారులే లక్ష్యంగా ప్రతినెలా వసూళ్ల దందా కొనసాగుతోంది. కొందరు అధికారులు సైతం అవినీతికి పాల్పడుతున్న నేపథ్యంలో వారి ఆమ్యాన్యాల ఒత్తిడికి కలుగుతున్నారు. ప్రణాళిక విభాగం నుంచి నెలకు రు.2 లక్షల నుంచి రు.3 లక్షలు వరకు ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అవినీతికి దూరంగా ఉన్న కొందరు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. ఆ అధికారులను మార్చేయాలంటూ ఇటీవల పనిచేసిన ఉన్నతాధికారిపై ఒత్తిడి త్యాగ కొందరికి అంతర్గత బదిలీలు తప్పలేదు. లూప్ లైన్ లో కొందరికి క్షేత్ర స్థాయి విధులు అప్పగించారు. అవినీతికి అలవాటు పడిన ఆ ప్రజాప్రతిని ఓ ముగ్గురు మినహార బదిలీల కోసం ఎదురుచూస్తున్నారు. కొన్ని విభాగాల జూనియర్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అంతర్గత బదిలీల కోసం 10 మందికి ఉద్యోగొన్నతులు, అంతర్గత బదిలీల కోసం దస్త్రం తయారుచేసి ఆమోదానికి గత కమిషనర్ పై ఒత్తిడి తేగా స్పందించలేదని ప్రచారం జరుగుతోంది. కమిషనర్ పదవీ విరమణ అనంతరం ఆ దస్త్రాన్ని ఆమోదించే యోచనలో ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడి నుండి అన్ని వెళ్లాల్సిందే.. ప్రజారోగ్య విభాగంలో కార్మికుల మస్టర్లు (ఎఫ్.ఆర్.ఎస్) మాయాజాలం ఇప్పటికీ కొనసాగుతోంది. ఎఫ్ ఆర్ ఎస్ తీసిన వెంటనే ఇంటిదారి పట్టే కార్మికుల నుంచి కాసులు వసూలు చేస్తున్నారు. కొందరు శానిటరీ సూపర్వైజర్లు సహాయ వైద్య అధికారుల ద్వారా ఆ ప్రజాప్రతినిధి కుటుంబ సభ్యులకి ఆ సొమ్ము రూ. లక్షల్లో అందజేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వి ఏ ఎస్ పరిధిలోని సిబ్బంది ప్రతివారం వేటవంసం, కోరిన్ హెూటల్ నుండి బిర్యానీలు పంపక తప్పడం లేదన్న విమర్శలు ఉన్నాయి. వి ఏ ఎస్... ఆ ప్రజా ప్రతినిధి కుటుంబ సభ్యుల సేవలో తరించారనే విమర్శ ఉంది. అదే పందా ప్రస్తుత అధికారులు కొనసాగిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది. ఎస్టేట్ విభాగాన్ని వినియోగించి పార్కింగ్ ప్రాంతాలను తమ వారికి కట్టబెట్టుకున్నారు. కాలం ముగిసిన చట్టం పేరిట లీజులు కొనసాగించేందుకు యత్నిస్తున్నట్లు చెబుతున్నారు. పార్కింగ్ ఫీజు ఎక్కువగా వసూలు చేస్తూ లక్షల్లో అక్రమార్జన సాగిస్తున్నారు. రెవెన్యూ విభాగంలోని క్షేత్రస్థాయి ఇన్స్పెక్టర్లను, అధికారులను గుప్పెట్లో పెట్టుకుని మామూళ్లు దండుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇంజనీరింగ్ విభాగంలో అధికారులను గుప్పిట్లో పెట్టుకుని తమ అనుచరులకు పనులు అప్పగించి కమిషన్లు దండుకుంటున్నట్లు విమర్శలు ఉన్నాయి. నామినేషన్ పనులను ఎడాపెడా అప్పగించి వాటాల కోసం దందా సాగిస్తున్నట్లు విపక్షాల ఆరోపణ.

## బిజెపి ప్రభుత్వ విధానాలు దేశానికి ప్రమాదకరం



సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్

ఆదోని ఆగస్టు 04 (నిజంచెబుతాం )మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వ మతతత్వ, ప్రజా వ్యతిరేక విధానాలవల్ల దేశానికి ప్రమాదకరం అని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్ అన్నారు ఆదివారం ఆదోనిలోని భవసార కళ్యాణ మండపంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కే.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ2024 సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అతి కష్టం మీద మిత్రుల సహకారంతో అధికారంలో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం, కార్పొరేట్ లాభం చేకూర్చే పద్ధతిలో ఈ మధ్యనే బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది. బడ్జెట్లో కార్మికులు కర్షకులు, రైతాంగానికి, మధ్యతరగతి, సామాన్య, ప్రజానీకానికి ఏ విధమైన ప్రయోజనం లేదని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విభజన చట్టంలో హామీలు ఏవి అమలు చేయకుండా రాజధానికి మాత్రమే 15 వేల కోట్లు అప్పుగా ఇవ్వడంఅన్యాయమని ఆయన అన్నారు. వెనకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, ఇవ్వకుండా నిర్లక్ష్యంచేస్తుందన్నారు.

రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం కూడా ఆదోని ప్రాంత అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల న్నారు. ప్రధానంగా వలసలు నివారణ, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం గురించి ఎక్కడ ప్రస్తావన చేయడం లేదనీ విమర్శించారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి మోడీ - చంద్రబాబు - పవన్ కళ్యాణ్ తోనే సాధ్యం



కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ ప్రణాళిక బద్ధంగా నెరవేరుస్తాం– ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం ఆగస్టు 4, (నిజం చెపుతాం ప్రతినిధి) :

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి మేలు జరిగిందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. భాస్కర మినీ కళ్యాణ మండపంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన కేంద్ర బడ్జెట్ పై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనకు ఊహ వచ్చినప్పటి నుంచి ఎన్నో బడ్జెట్లు చూసానని ఈసారి కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి జరిగినంత న్యాయం గతంలో ఎప్పుడు జరగలేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు . బ్యాగులు పట్టుకొని పత్రాలు చూపిస్తూ బడ్జెట్ ప్రకటించడమే చాలామందికి తెలుసు అని ఆ బడ్జెట్ వల్ల ఏ వర్గానికి ఎంత ఉపయోగం చేకూరుతుంది అన్న విషయాలను ఇప్పటి ప్రజలు క్షుణ్ణంగా ఆలోచన చేస్తున్నారన్నారు. గత ఐదేళ్ల వైకాపాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఎమ్మెల్యే అన్నారు. రహదారులపై నడవలేని పరిస్థితి గాడి తప్పిన ప్రాథమిక విద్యావ్యవస్థ, ధరల భారం ఇలా ప్రతి అంశంలోనూ అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రానికి రాజధాని లేని పరిస్థితి. పోలవరం అగమ్య గోచరం.. ఇటువంటి తరుణంలో రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో పూర్తిస్థాయిలో ఊరట కలిగించింది అని ఎమ్మెల్యే అన్నారు. వెనుకబడిన రాష్ట్రాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం ధ్యేయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచిస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చే దిశగా ప్రణాళికాబద్ధంగా కదులుతుందని ఇప్పటికే పెంచిన పింఛన్లు అందించడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్రంలో భాజపా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జనసేన, భాజపా హయాంలో కేంద్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించడం ఖాయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో బీజేపీ,, టిడిపి, జనసేన నాయకులు, తూముల భాస్కరరావు, గొట్టాపు వెంకట్ నాయుడు పాల్గొన్నారు.

## సోమవరప్పాడు లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం



ఏలూరు ఆగస్టు 4 (నిజం పత్రిక ప్రతినిధి): ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దెందులూరు మండలం సోమవరపాడు గ్రామంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం పెదపాడు ప్రాజెక్టు సిడిపిఓ ఏ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిపాలపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ తల్లిపాలతో బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. తల్లిపాలతో వ్యాధి నిరోధక శక్తి అధికంగా పొందవచ్చు అన్నారు. తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని వివరించారు. అనంతరం పంచాయతీ కేంద్రంలో సిడిపి ఓ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఎం ఎస్ కే లు, సెక్టార్ సూపర్వైజర్ లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాలతో ఆరోగ్యం

– ఐ సి డి ఎస్ పి.డి పద్మావతి




ఏలూరు ఆగస్టు 4 (నిజం పత్రిక ప్రతినిధి): తల్లిపాలతో బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్

కే ఏ వి ఎల్ పద్మావతి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏలూరు నగరపాలక సంస్థ 18వ డివిజన్ వల్ల గూడెం బాప్టిస్ట్ పేట లోని సచివాలయం – 1 లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్టు డైరెక్టర్ పద్మావతి హాజరయ్యారు ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ అంతరాలను పూరించి తల్లిపాలను ప్రోత్సహిద్దాం అనే విషయాలు కల్లులకు వివరించారు. తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమైనవి అని, ఆరోగ్యదాయకమని, తల్లి ప్రసవించిన అరగంటలోపు ముర్రుపాలు బిడ్డకు పట్టించాలని, కేవలం 6 నెలలు మాత్రమే తల్లిపాలు బిడ్డకు అందివాలన్నారు. ఏలూరు సిడిపిఓ వెయ్యి దినాల ప్రాముఖ్యతను గూర్చి వివరించారు. ఏ ఏ ఎస్ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవ్య తల్లిపాల ప్రాముఖ్యతపై ఉన్న అపోహలను గూర్చి వివరించారు. 18వ డివిజన్ వైసీపీ నాయకుడు ఇనప సూరి జగదీష్ తల్లిపాల ప్రాముఖ్యతను గూర్చి వివరించారు. కమ్యూనిటీ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు శ్రీ మంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం. మీనాక్షి, ఏ.ఎన్.ఏం.లు, ఎం ఎస్ కె.లు, అంగన్వాడీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో తల్లులు పాల్గొన్నారు.

## మైనార్టీల అభివృద్ధికి నా శాయశక్తుల కృషి చేస్తా

మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్

ఆదోని ఆగస్టు 04 (నిజం చెబుతాం) మండల పరిధిలో ఉన్న సంతే కుడ్లూరు గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీ యువత రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ సమక్షంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితిలో ఆదివారం చేరడం జరిగింది. ఎంహెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ పార్క్ షుబ్లీ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఎం హెచ్ పి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుచున్నది.అందులో భాగంగా సభ్యత్వం కోసం విస్తృత ప్రచారం చేస్తున్నామని అన్నారు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ మాట్లాడుతూ



ముస్లిం మైనారిటీల విద్యా, సామాజిక అభివృద్ధి కోసం మైనారిటీల సమస్యలపై పోరాటం కోసం,కులమతాలకతీతంగాసేవలందించడానికి మహ్మద్ ఫారూఖ్ షుబ్లి ఆధ్వర్యంలో ఏర్పడింది మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అని,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో మైనారిటీల భాగస్వామ్యం పెంచేందుకు కృషి చేస్తుందని తెలిపారు. పీడిత వర్గాలకు అండగా ఉంటూ అవినీతి అక్రమాలకు వ్యతిరేక పోరాటంలో ఎంహెచ్ పిఎస్ ముందుంటుంది అన్నారు.

కార్యక్రమంలో మైనారిటీ యువత మరియు వసీం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# తెలంగాణలో ప్రపంచస్థాయి పర్యాటక ప్రదేశాలు ఎన్నో ఉన్నాయి



**- వాటిని జాతీయ, అంతర్జాతీయ పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం**
**- మంత్రి జూపల్లి కృష్ణారావు**



వనపర్తి బ్యూరో 04 ఆగస్టు (నిజం న్యూస్) : టూరిజం స్టడీ టూర్ లో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో.. పర్యాటక శాఖ మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేల బృందం సరళా సాగర్ ప్రాజెక్ట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ%ూ% తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని అన్నారు. తెలంగాణ ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, చారిత్రక, వారసత్వ సంపదకు నెలవుగా ఉందని తెలిపారు. ఎన్నో అవకాశాలు, వనరులు ఉన్నప్పటికీ గడచిన పది సంవత్సరాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పర్యాటక ప్రాంతాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఉమ్మడి పాలమూరులో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, పర్యాటకులను ఆకర్షించడం, పర్యాటక ప్రాంతాలను ప్రాచుర్యంలోకి తీసుకురావడం, మౌలిక వసతుల కల్పన, రహదారుల నిర్మాణం, తదితర అంశాలపై అధ్యాయనం చేస్తున్నామని వివరించారు. ఆసియా ఖండంలోనే రెండవదైన ఆటోమెటిక్ సైఫాన్ సిస్టం కలిగిన సరళా సాగర్ తో పాటు కోయిల్ సాగర్ ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా కురుమూర్తి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, వాకిటి శ్రీహరి, వంశీ కృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాజేష్ రెడ్డి, మేఘరెడ్డి, అనిరుధ్ రెడ్డి, %జఔజ% మెంబర్ చల్లా వంశీచంద్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు



వనపర్తి బ్యూరో 04 ఆగస్టు (నిజం న్యూస్) : ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఒకరికి ఒకరు రక్షాబంధన్ కట్టి తమ స్నేహాన్ని చాటుకొని ప్రపంచంలో స్నేహబంధం అనేది గొప్పదని స్వీట్లు పంచుకున్నారు. జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ తరపున జిల్లా ప్రజలందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి, సలహాదారులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి, కోశాధికారి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు డి. రవిప్రసాద్, కే ఆంజనేయులు,కే హుస్సేన్, కార్యదర్శులు కే శేఖర్, సంతోష్ యాదవ్, బుద్దారం రవి కుమార్ మరియు కార్యవర్గ సభ్యులు గంధం రవికుమార్, బాలరాజు ,సురేష్ ,బంకల రవీందర్, సుగుర్ రమేష్, మహమ్మద్ జియా తదితరులు పాల్గొని జిల్లా ప్రజలకు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# పరమేశ్వరుడు అందరిని చల్లగా చూడాలి



**- గుర్రపు మచ్చేందర్ ఎన్ ఆర్ ఐ**

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి తుక్కా రెడ్డి ఆగస్టు 04(నిజం చెపుతాం)శని అమావాస్య సందర్భంగా ఝరా సంఘంలోని దక్షిణ కాశిగా పేరొందిన శ్రీ.కేతకి సంగమేశ్వర ఆలయాన్ని సందర్శించి పరమేశ్వరుడిని దర్శించుకున్న గుఱ్ఱపు మచ్చేందర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఛైర్మెన్ గుఱ్ఱపు మచ్చేందర్ ఈ సందర్భంగా అయన ఆ స్వయంభువు పరమేశ్వరుడుని ప్రత్యేక పూజలు అభిషేకం చేశారు. మరియు రాష్ట్ర ప్రజలు అంతా సుఖసంతోషాలతో ఉండేలనీ పంటలు బాగ పండాలని ఈ లోకనాతుడు చూడాలని ప్రార్తించినట్టు అన్నారు.వారితో పాటుగా తెలంగాణ రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి,ఏ ఎమ్ సి మాజీ వైస్ చైర్మన్ బాషిత్,నారాయణఖేడ్ మండల తాజా మాజీ జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్ నాయక్,నాగల్గిద్ద మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్,నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నెమ్లిమెట్ సర్పంచ్ రెడ్డి, నారాయణఖేడ్ మండల %దీ=వా% పార్టీ మాజీ అధ్యక్షులు మరియు రుద్రరాం గ్రామ తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్,రాపర్తి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బి జె పి నాయకులు శ్రావణ్, కంగ్టి మండల జడ్పిటిసి ఆంజనేయులు గారు సోదరులు దత్తు సేట్,నాయకులు గోవింద్ యాదవ్,హర్షవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్,నర్సింలు,చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

# శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘా రెడ్డి



(నిజాం న్యూస్) వనపర్తి జిల్లా ఆగస్టు4 వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణంలోని 7 వ వార్డులో పీర్లగుట్ట దగ్గర శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించిన గౌరవ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిగారుఆలయ కమిటీ సభ్యులు స్థానిక కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరవ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగిందివనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి గారు మాట్లాడుతూవనపర్తి నియోజకవర్గం లో ఉండే ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని వేడుకోవడం జరిగింది రైతులు వేసిన పంటలు మంచిగా పండాలని రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని ఆ దేవుని మొక్కుకోవడం జరిగిందితెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారు ఎలక్షన్ల ముందర చెప్పిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకటొకటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నది ఇప్పటికే అమలు అయినా పథకాలు గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత కరెంటు మహాలక్ష్మి పథకం ద్వారా 500 కే గ్యాస్ సిలిండర్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం చేయూత పథకం ద్వారా 10 లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా పథకం రైతులకు రెండు లక్షల రుణమాఫీ పథకాలు ఇప్పటికే అమలు చేయడం జరిగింది మిగతా పథకాలు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం అలాంటి ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి అన్ని కులాల వారికి అన్ని మతాల వారికి బేధాభిప్రాయాలు లేకుండా సమానంగా చూసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ ఇది మీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని ప్రజలకు అందిస్తాం అని ఎమ్మెల్యే మెగా రెడ్డి గారు ప్రసంగించారుఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నక్క రాములు గారు మాజీ ఎంపీపీ శంకర్ నాయక్ గారు కౌన్సిలర్ జంపన్న గారు ఆలయ కమిటీ సభ్యులు వెంకటస్వామి బాలస్వామి కాలనీవాసులు అరవింద నాయక్ తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకోట మున్సిపాలిటీలో అస్తవ్యస్తమైన రోడ్లు

**- మున్సిపల్ చైర్మన్ రాజకీయ కక్ష సాధింపులు పట్టణ ప్రజల అవస్థలు పట్టించుకోని అధికారులు**
**- జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని సమస్యలు పరిష్కరించాలని ప్రజల ఆవేదన**





దేవరకద్ర ఆగస్టు 04 (నిజం న్యూస్)బీ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 11వ వార్డు ఉషోదయ స్కూల్ ఆవరణలో రహదారి మార్గం సరిగ్గా లేక అస్తవ్యస్తంగా ఉండడంతో స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు అవస్థలు పడుతున్నారు. రాజకీయ కక్ష సాధింపుల చర్యగా ప్రజాప్రతినిధులు వార్డు సమస్యలను పరిష్కరించకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పదవీకాలంలో నూతన మున్సిపల్ పట్టణ కేంద్రాన్ని సీసీ రోడ్లతో సుందరవదనంగా అభివృద్ధి చేస్తామన్న మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేశిని విశ్వేశ్వర్ మాటలు మోసపూరితమైనవిగా ప్రజలు పేర్కొంటున్నారు. మున్సిపల్ చైర్మన్ గెలిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో 11వ వార్డు ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత వర్షాకాలంలో రోడ్డంతా బురద నీటితో నిండి పాఠశాలకు వెళ్ళు విద్యార్థిని విద్యార్థుల రాకపోకలతో పాటు వృద్ధులు బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లుగా తెలిపారు. జాతీయ రహదారికి సమీపంలోని 11వ వార్డుపై మున్సిపల్ చైర్మన్ సవితి ప్రేమను చూపిస్తూ పట్టించుకోవడంలేదని బిజెపి కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్ ఎన్నో సందర్భాల్లో తెలియజేసినట్లుగా పేర్కొన్నారు. కొత్తూరు బాటను బీటీ రోడ్డుగా ఏర్పాటుచేసి ప్రజలకు రహదారి ఇబ్బందులను తొలగిస్తామన్న మున్సిపల్ చైర్మన్ గెలిచాక నమ్మి చూడడం లేదని అంటున్నారు. ఈ రహదారిలో రెండు ప్రైవేటు పాఠశాలలు వున్నాయని వర్షాకాలంలో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు చాలా సందర్భాల్లో మొరపెట్టుకున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 20 రోజుల క్రితం ద్విచక్ర వాహనంపై ఓ విద్యార్థిని తండ్రి పిల్లల్ని స్కూలుకు తీసుకొస్తున్న తరుణంలో రహదారి గుంతల్లో వర్షపు నీరు నిండి, దారి కనిపించక కింద పడి కాలు విరగడమే కాకుండా మరికొందరు వృద్ధులు వికలాంగులు గాయపడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా 11వ వార్డు యూత్ నాయకులు రాజారామ్ మాట్లాడుతూ నూతన మున్సిపాలిటీ ఏర్పాటు అనంతరం మున్సిపల్ ఎన్నికలు ముగిశాక వార్డు అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు మున్సిపల్ అధికారులు మృత్తి సాధించింది లేదన్నారు. వార్డులో నూతన సీసీ రోడ్లు డ్రైనేజ్ ఏర్పాట్లకై మున్సిపల్ కమిషనర్ కు ఎన్ని విన్నతి పత్రాలు అందించిన బూడిద లో పోసిన పన్నీరుగా పట్టించుకున్నదే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో పాఠశాలకు వెళ్లే విద్యార్థులను బస్సులో ఉంచుకొనేనా రహదారి పనులు చేపట్టాలని కోరారు. మున్సిపల్ అధికారులకు కాసుల వసూల్లో ఉన్న శ్రద్ధ వార్డు ప్రజల సమస్యల పరిష్కారాల అభివృద్ధిపై లేదని అంటున్నారు. మున్సిపల్ కార్యాలయంలో కూడా అధికారుల చేయి తడిపితే తప్ప ఎలాంటి పనులు చేయడం లేదని ప్రజల సొమ్మును అడ్డగోలుగా దూతుకు తింటున్నారని మండిపడుతున్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని 11వ వార్డు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పోచమ్మ మైసమ్మల ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలి ఎమ్మెల్యే బండారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 4,( నిజం న్యూస్ )ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆషాడ మాస బోనాలను పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్లోని బొడ్రాయి ప్రాంతంలో నీ మరల మైసమ్మ ఆలయంలో, కుమ్మరి కుంట పోచమ్మ ఆలయంలో, సాయిరాం నగర్ మజ్జి గౌరమ్మ ఆలయంలో, కళ్యాణ్పురి లో నీ ఇందిరానగర్ ,అంబేద్కర్ నగర్, పోచమ్మ ఆలయంలో అదేవిధంగా శ్రీనగర్ కాలనీలోని అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారుఅనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అమ్మవారు ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గం ప్రజలు అందరిపై ఉండాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయాలలో ఆలయ కమిటీ సభ్యులు మంచి ఏర్పాట్లు చేశారని కొనియాడారు, కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోని అన్ని అమ్మవారు ఆలయాల్లో బోనాలకు జిహెచ్ఎంసి ద్వారా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, ప్రజలు ఎంతో అంగరంగ వైభవంగా బోనాల పండుగను చేసుకున్నారని తెలిపారు, కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఏదుల్లా కొండల్ రెడ్డి మాస శేఖర్, చేర్యాల శ్రీనివాస్, పిట్టల నరేష్, ప్రధాన కార్యదర్శి కోకుండా జగన్, గూడూరు రమేష్ , బంటి గౌడ్, రవీందర్ గౌడ్, నర్సింగ్ నేత, శ్రీకాంత్ నిదాన కవి,, సుభాష్ గౌడ్, ఆకాష్, కరుణాకర్, మరియు పలు ఆలయాల అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు,

# వైభవంగా బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో బోనాల జాతర



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 4,( నిజం న్యూస్) ఉప్పల్ హెచ్ఎండిఏఅవుట్ భగయత్ స్వయంబు వెలిసినటువంటి బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయం నందు వైభవంగా బోనాల జాతర జరిగింది, ఈ కార్యక్రమానికి నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, పార్టీలకతీతంగా నాయకులు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, అమ్మవారి దీవెనలు అందుకున్నారు, నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అమ్మవారికి పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు బావుండాలని అమ్మవారి చల్లని చూపు ప్రజలపై ఉండాలని అన్నారు, అనంతరం ఆలయ కమిటీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శాలువాతో సన్మానం చేశారు పురోహితులు తీర్థప్రసాదాలు ఇచ్చి అమ్మవారి దీవెనలు అందజేశారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు,

# ఇన్స్పైర్ అవార్డు గోడపత్రిక విడుదల



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 (నిజం న్యూస్) ఇన్స్పైర్ అవార్డ్స్ 2024 -2025 నామినేషన్ల చివరి తేదీ 15-09-2024విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనకు ఆచారాత్మక రూపంలో ఇచ్చే నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరము ఇన్స్పైర్ అవార్డుల నామినేషన్స్ ప్రక్రియకు విద్యార్థులు నమోదు సెప్టెంబర్ 15వ తేదీ వరకు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ అబ్దుల్ గని ఆదివారంఒక ప్రకటనలో పేర్కొన్నారుజిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాల పరిధిలోని ఉపాధ్యాయులు తప్పనిసరిగా ప్రతి పాఠశాల నుండి నుండి 5 నామినేషన్ నమోదు చేయాలని తెలియజేశారుజిల్లాలోని మండల విద్యాధికారులు, యు పి ఎస్ మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రైవేట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ప్రిన్సిపల్, మోడల్ ప్రిన్సిపల్ అధికారులు, గురుకుల పాఠశాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని నమోదు చేయగలరు పాఠశాలలో విద్యార్థులకు ఐడియా బాక్సులు ఐడియా కొరకు ఏర్పాటు చేయాలని తెలియజేశారుఇన్స్పైర్ అవార్డు మనక్ యాప్ లేదా వెబ్సైట్ ద్వారా నామినేషన్లను నమోదు చేయాలనిఎంపికైన ఆలోచనలకు విద్యార్థి యొక్క వ్యక్తిగత ఖాతాలో 10,000 రూపాయలు జమ చేయబడుతుందని గడువులోపు నామినేషన్ పూర్తి చేయాలని ఇతర వివరాలకు జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ సెల్ 9440167947 సంప్రదించగలరుఈ కార్యక్రమంలో డి సి డి ఓ పద్మ నలిని భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు మహేష్ కుమార్, శ్రీనివాస్, హర గోవింద్ సక్సేన, రాములు, సాయినాథ్ మల్లికార్జున్ జిల్లా విద్యాశాఖ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ఉదయభాను శ్రీకాంత్,రంజిత్ పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాలకు వచ్చాను... కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



జనగామ జిల్లా 4 ఆగస్టు(నిజం చెప్తాం):జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీకి సంబంధించి సోషల్ మీడియా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దాసరి క్రాంతి ఆధ్వర్యంలో జూబ్లీ ఫంక్షన్ గార్డెన్ హాల్లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేస్తుందని ఇతర పార్టీ లాగా ఇచ్చిన హామీలన్నిటిని తుంగలో తొక్కదని కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు బీద ,సాదా, బలహీన వర్గాల అభివృద్ధి కొరకు పాటుపడుతుందని అన్నారు రాష్ట్రంలో రుణమాఫీ ఈనెల ఆగస్టు 15 వరకు5 పూర్తయితుందని అన్నారు రైతు రుణమాఫీ పూర్తిగా అయిపోయిన వెంటనే మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామా చేయాలని అన్నారు మరియు ప్రభుత్వం పథకాలను ప్రజలందరికీ తెలిసే విధంగా సోషల్ మీడియా వారియర్స్ సోషల్ మీడియా వేదికగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల పార్టి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు మరియు సోషల్ మీడియా వారియర్స్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ నాగపల్లి లక్ష్మి నరసింహ స్వామి టెంపుల్ చైర్మన్ గా నైనాల అజయ్ ఎన్నిక

**- రెండోవ సారి ఎన్నిక లో కూడా మెజారిటీ సభ్యుల కోరిక మేరకు అజయ్ ఎంపిక**
**- అభివృద్ధి వైపు యువత ఉన్నందున గెలుపు**



వెల్గటూర్ ఆగస్టు 04( నిజం చేపుతాం )వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామ శివారులో ఉన్న శ్రీ నాగపెల్లి లక్ష్మి నారసింహ స్వామి టెంపుల్ చైర్మన్ గా నైనాల అజయ్ ని ఎన్నుకోవడం జరిగింది.పోయిన సంవత్సరం ఎలక్షన్ లో కూడా అజయ్ గెలిచి చాలా వరకు టెంపుల్ ని అభివృద్ధి చేయడం జరిగింది. అజాయ్ మాట్లాడుతూ నా పై నమ్మకం తో నన్ను మళ్ళీ గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరు, పేరున ధన్యవాదలు అని అదే విదంగా అందరి సహకారం తో టెంపుల్ ని ఇంకా అభివృద్ధి చేస్తానన్నారు.టెంపుల్ కోశాధికారిగా తరాళ్ల శివ, సభ్యులుగా గుమ్ముల చిరంజీవి, కాష నరేష్, పాదం సురేష్, పిట్టల పోచయ్య, కుర్మచలం శ్రీధర్, గుర్రం మధుకర్,కాశ హన్మాండ్లు,హరీష్,రాజేష్, రాజేశం, పిట్టల తేజ,నాని, వెంకటేష్,చెందు, కికలా ఆదిత్య,రఘు, గంగాధర్, చ%శీ%ద్రయ్య,అనిల్,కల్లు ప్రవీణ్,సంతోష్, సాయి కృష్ణ,సతీష్, మధుకర్,సిద్దార్థ,తదితరులు పాల్గొన్నారు.

# పలు ఆలయాలను సందర్శించిన బిజెపి నాయకులు బేతి సుభాష్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 4,( నిజం న్యూస్ ) ఆదివారం ఉప్పల్ నియోజకవర్గంలో బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ చిల్కానగర్, కురుమ నగర్ లో పలు ఆలయాలను సందర్శించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ తో ఉప్పల్ బిజెపి నాయకులు మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి,ఉప్పల్ నల్ల పోచమ్మ ఆలయం లో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి అమ్మవారిని దర్శనం చేసుకుని అనంతరము బొప్పన్ కట్ట మైసమ్మ ఆలయం, సెవెన్ హిల్స్ కాలనీ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం, చిలుక నగర్ పోచమ్మ ఆలయాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలలో బేతి సుభాష్ రెడ్డి పాల్గొన్నారు,

## పోలీస్ జాగృతి కళాబృందం వారు గంజాయి గుట్కా సైబర్ కేటుగాళ్లు గురించి అవగాహన సదస్సు




చెన్న రావు పేట్ రిపోర్టర్ ఆగస్టు 4(నిజం న్యూస్ ) చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో వరంగల్ కమిషనర్ సిపి అంబర్ కిషోర్ ఆదేశాల మేరకు గ్రామంలో పోలీస్ కళాబృందం వారు గంజాయి,డ్రగ్స్,గుట్కా నియంత్ర,సైబర్ క్రైమ్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ సి.ఐ చంద్రమోహన్ మాట్లాడుతూ: గ్రామాల్లోని యువత గంజాయి,డ్రగ్స్,గుట్కాలకు బానిసలై వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, ఇలాంటి మత్తు పదార్థాలతో వ్యసనానికి గురైతే వారి ఆరోగ్యం క్షమిస్తుందని,గ్రామంలో ఎక్కడైనా ఇలా మత్తు పదార్థాలు తీసుకున్నట్లయితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని,సమాచారం ఇచ్చిన వ్యక్తికి తగిన బహుమతులు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. చెన్నారావుపేట ఎస్సై గూడ అరుణ్ కుమార్ మాట్లాడుతూ:సైపర్ నేరగాళ్ల బారి నుండి గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు నుండి గాని,ప్రభుత్వ నుండి గాని మీ ఫోన్లలో మీ పర్సనల్ బ్యాంక్ డీటెయిల్స్ అడగరు ఒకవేళ నీకు అలాంటి మెసేజ్లు వస్తే సంబంధిత బ్యాంక్ లేదా ఆ ప్రభుత్వ ఆఫీసుకి స్వయంగా వెళ్లి మీ సమాధానాలు ఇవ్వాలని.గమనించి మీ బ్యాంక్ డీటెయిల్స్ ఉన్న మొబైల్ ఏ పిల్లలకు ఇవ్వకూడదని మరియు ఎలాంటి లింకులను తెరిచి చూడకూడదని తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన, సంబంధిత కార్యాలయంలోని వస్తువులను పగలగొట్టిన వారిపై కేసు నమోదు చేసి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని, గ్రామంలో ఎక్కడైనా పేకాట ఆడినట్లయితే పోలీస్ వారికి సమాధానం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాబృందం ఏఎస్సై నాగమణి, పోలీస్ టీం సభ్యులు పాల్గొన్నారు

## రామగుండం కార్పొరేషన్ 6 డివిజన్ లో.. మనాలి ఠాకూర్ పర్యటన



రామగుండం ఆగస్టు 4, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం కార్పొరేషన్ 6వ డివిజన్ సప్తగిరి కాలనీ లో గడప గడప కి తిరుగుతూ.. వారి సమస్యలు తెలుసుకున్న మనాలి ఠాకూర్ అనంతరం మనాలి ఠాకూర్ మాట్లాడుతూ.. మీ అన్న మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని ఎంఎల్ఏ గా గెలిపించుకున్న నిమిషం నుండి ప్రతిరోజు ప్రజాక్షేత్రంలో ప్రజలకి అందుబాటులో ఉంటూ.. నియోజకవర్గం అభివృద్ధి కోసమే అహర్నిశలు కష్టపడుతున్నారు. అలాగే ఈ ఆరవ డివిజన్ లోని ఎదైనా సమస్యలు ఉంటే మాకు తెలియచేస్తె మీ సమస్యని మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆరవ డివిజన్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మరియు భారీయేతున్న డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి పడే మోసిన ఎమ్మెల్యే మురళి నాయక్



గూడూరు ప్రతినిధి ఆగస్టు 04( నిజం చెబుతాం) గూడూరు మండల మదనపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల యాదవ రెడ్డి తండ్రి లింగాల నరసింహ రెడ్డి మరణించగా పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులుఅర్పించిన వ ం ఎ ా బ ా బ ా బ ా ద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్యా మురళి నాయక్ అనంతరం వారి యొక్క సేవలను గుర్తు చేసుకుంటూ ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులలో కలిసి పాడె మోశారు ఈ కార్యక్రమంలో గూడూరు మండల అధ్యక్షులు గూడూరు మండల నాయకులు జిల్లా నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు...

## స్నేహం అంటేనే ఊపిరి..




నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగస్టు 4(నిజం న్యూస్ )ఆగస్టు మొదటి ఆదివారం రోజున ఫ్రెండ్షిప్ డే జరుపుకుంటారు. భారతదేశంలో పాటు బంగ్లాదేశ్, యూఏఈ, మలేషియా, మరికొన్ని దేశాలు కూడా అదే రోజున స్నేహ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి. ఇందులో భాగంగా కొత్తగూడ లో పని చేసే ఎమర్జెన్సీ సిబ్బంది వారు స్నేహ ప్రపంచం చాటేందుకు ఫ్రెండ్షిప్ డే వేడుకలు నిర్వహించారు.. ఒకరికి ఒకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టుకొని హ్యాపీ ఫ్రెండ్షిప్ డే అని విషెస్ చెప్పుకొంటూ ఒకరికి ఒకరు అలింగనం చేసుకుంటూ సెలబ్రేషన్ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గోవర్ధన్, ఫకృద్దీన్,వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ముస్సా మహ్మద్, రవి, గణేష్, దస్రు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందజేస్తాం

- మాడల్ గ్రామాలుగా తీర్చి దిద్దడమే ప్రభుత్వ లక్ష్యం.
- దాతలు సహకారం చేయుటకు ముందుకు రావాలి.
- జిల్లాను అభివృద్ధి చేస్తా.





ఏటూరునాగారం(ములుగు)ఆగస్టు4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లాబ్యూరో:రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.ములుగు జిల్లాను నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏజెన్సీ గ్రామాల్లో అభివృద్ధి చేయడానికి సహకారం తీసుకుంటున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం వేంకటపూర్ మండలం లోని నంది పహాడ్ కోయ (షెడ్యూల్డ్ తెగలు) లో నిర్మాన్ సంస్థ, ఆడమా మద్దతు ద్వారా, గ్రామ దత్తత, అభివృద్ధి చేయబడిన స్వచ్ఛమైన తాగునీటి కోసం బోర్‌వెల్, వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ టాయిలెట్లు (2౦2) కమ్యూనిటీ షెడ్, స్ట్రీట్ లైట్స్ (10) జంతు నీటి ట్యాంకులు (2) గృహాల కోసం లైటింగ్ (20) రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఓఎస్ డి మహేష్ బాబా సాహెబ్ గీతే లతొ కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్వచ్ఛంద కార్యక్రమాలునిర్వహించడంలో దాతల సహకారం ఎంతో గొప్పదని, ఏజెన్సీ ప్రాంతాలలో పలు స్వచ్ఛంద సంస్థల వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఎన్నటికీ మర్చిపోలేని, తాను గతంలో కరోనా వచ్చిన సమయంలో చేసిన సహాయం చిన్నదని స్వచ్ఛంద సంస్థల వారు చేస్తున్న కార్యక్రమాలు గొప్పవన్ని కొనియాడారు. కొద్దిరోజుల క్రితం తక్కలపాడు గ్రామంలో ఒక బాలిక గ్రామంలో పాఠశాల నిర్మించాలని ఆవేదన వ్యక్తం చేయడంతో తాను జిల్లా అధికారుల ఆదేశించి వెంటనే పాఠశాల నిర్మాణం చేయాలని కోరగా కలెక్టర్, ఎస్పీ స్పందించి పక్షం రోజులలో పాఠశాల నిర్మాణం చేయడంతో దానిని ప్రారంభించడం జరిగిందని, ములుగు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి జిల్లా అధికారులు సహకరించిన విషయాన్ని ఎన్నటికీ మర్చిపోలేము అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో దట్టమైన అడవి ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు మరుగుదొడ్ల వాడకం, మంచినీటివాడకం,కార్యక్రమాలపై అవగాహన కల్పించడానికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని, దీనిపై త్వరలోనే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని అన్నారు. గ్రామాలలోని ప్రజలు ఐక్యతతో అభివృద్ధి సాధించుకోవాలని, ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల వారు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక చోరువ తీసుకుంటున్నామని, అన్ని గ్రామాలను మాడల్ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాను అనేక రాష్ట్రాల్లో ఏజెన్సీ ప్రాంతంలో విధులు నిర్వహించడం జరిగిందని, ఆయా ప్రాంతాల్లోని గిరిజన గిరిజనేతర ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం జరిగిందని అన్నారు. మాటలతో కాకుండా చేతులతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రభుత్వ ఆదేశాలు, మంత్రిగారి సూచనతోముదుకుపోతున్నామని అన్నారు. జిల్లా, నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి సీతక్క గారి సూచించిన సలహాలు తూచా తప్పకుండా పాటించి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల వారు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఎల్లవేళల తమ సహకారం ఉంటుందని, గ్రామాల అభివృద్ధి కోసం స్వచ్ఛంద సంస్థల వారు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ పి రవీందర్, ఎంపి డి ఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలి

- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్.
- మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు.





ఏటూరునాగారం ఆగస్టు4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: డ్రగ్స్ తీసుకున్న విక్రయించిన శిక్షలు తప్పవని ఏటూరు నాగారంలో యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు.ఏటూరు నాగారంఎస్పీ శివమ్ ఉపాధ్యాయ.డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టి మాదక ద్రవ్యాలకు యువత అలవాటు పడకుండా యువతను కాపాడుకోవాలని ఏటూరు నాగారం ఏ ఎస్పీ శివమ్ ఉపాధ్యాయ అన్నారు.ఏటూరు నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఆదివారం మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్. క్రీడా పోటీలను ప్రారంభించారు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏటూరు నాగారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ హాజరు కావడం జరిగింది.డ్రగ్స్ మహమ్మారినినిర్మూలించడంలో విద్యార్థులు, యువత సైనికుల్లా పని చేయాలనీ అన్నారు.ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాలమేరకు.మాదకద్రవ్యాలు. యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సు, వాలీబాల్ క్రీడా పోటీలను ఏటూర్ నాగారం ఎస్సైతాజుద్దీన్ఆధ్వర్యంలో నిర్వహించారు.క్రీడా కారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించారు.డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం. యువతను కాపాడుకుందాం డ్రగ్స్ కరపత్రాలను ఆవిష్కరించారు.ఏ ఎస్పీ శివమ్ ఉపాధ్యాయ సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్సై తాజుద్దీన్లు మాట్లాడుతూ... సమాజ హితం కోసం సామాజిక స్పృహతో డ్రగ్స్ సరఫరాను, వాడ కాన్ని అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల వ్యక్తుల జీవితాలే కాకుండా ఆయా కుటుంబాలు, దేశం, సమాజం ప్రమాదంలో పడుతుందన్నారు. డ్రగ్స్ అలవాటు, అడిక్షన్‌గా మారుతుందని డ్రగ్స్ వాడకుండా ఉండడమే కాకుండా డ్రగ్స్ ఎక్కడ కనిపించినా అరికట్టేందుకు విద్యార్థులు. యువత తమ వంతు పాత్రను పోషించాలని సూచించారు. మాదకద్రవ్యాలను తీసుకోవడం వల్ల కేంద్ర నాడి వ్యవస్థపై పనిచేసే శరీర అవయవాలతో పాటు మెదడుపై ప్రభావం చూపిస్తుంది అన్నారు .పిల్లలపై ఒత్తిడి తేకండి . స్ట్రెస్ తట్టుకోలేక వారు డ్రగ్స్ కు బానిసలు అవుతారన్నారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.మాదక ద్రవ్యాలు కలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు.మత్తును చిత్తు చేద్దాం. డ్రగ్స్ నునిర్మూలించడంలో విద్యార్థులుసైనికులపనిచేయాలన్నారు.డ్రగ్స్ మహమ్మారిని అరికట్టడంలో కళాశాల విద్యార్థులు యువత ముందు వరుసలో ఉండాలని, ఈ క్రమంలోనే విద్యార్థులు యువత వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూప్రజలను,విద్యార్థులను చైతన్యం చేయాలినీ వివరించారు. డ్రగ్స్ వాడకాన్ని అరికట్టడంలో విద్యార్థులు సామాజిక బాధ్యతగా వ్యవహరించాలనిసూచించారుడ్రగ్స్ సరఫరాతో పాటు వాడకం అంతర్జాతీయంగా టెర్రరిజాన్ని తయారు చేస్తుందని తెలిపారు.డ్రగ్స్ తీసుకున్న విక్రయించిన శిక్షలు తప్పవనిహెచ్చరించారు. అనంతరం మాదక ద్రవ్యాలను నియంత్రించాలని పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీఐ అనుముల శ్రీనివాస్. ఎస్ ఐ తాజుద్దీన్. 2వ ఎస్సై రమేష్ . ఐజేయు. వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గంపల శివ. ప్రెస్ క్లబ్ కార్యదర్శి అలవాల శ్రీనివాస్.సీనియర్పాత్రికేయులు.నూక ప్రభాకర్. చింతలపల్లి వెంకటేశ్వర్లు. వసంత రమేష్ .పెండ్యాల ప్రభాకర్. ఎగడి వెంకటేశ్వర్లు. సిపిఎం నాయకులుదావూద్ .వ్యాయామ ఉపాధ్యాయులు. ఏట్టి స్వరూప.రాజు.క్రీడాకారులు యువత జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## జంపన్న చారిటబుల్ ట్రస్ట్ మొదటి ఆహ్వాన పత్రికను డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు అందజేత



మంగపేట,ఆగస్టు,04 (నిజం న్యూస్) జంపన్న చారిటబుల్ ట్రస్ట్ మొదటి ఆహ్వాన పత్రికను డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రైటెడ్ ఐపీఎస్ కు అందజేసిన భూక్య జంపన్న ఆగస్టు 19వ తారీకు 2024 మధ్యాహ్నం 12:30 కు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న డాక్టర్ .ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రిటైర్డ్ ఐపీఎస్ కి మొదటి ఆహ్వాన పత్రికను అందజేశారు .జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ భూక్య జంపన్న మాట్లాడుతూ జంపన్న చారిటబుల్ ట్రస్ట్ కుల ,మత ,ప్రాంత ,భేదాలు లేకుండా రాజకీయాలకు అతీతంగాశ్రీ మేడారం సమ్మక్క సారక్క తల్లి ఆశీస్సులతో సమ్మక్క తల్లి తనయుని పేరు మీదుగా జంపన్న చారిటబుల్ ట్రస్ట్అని ట్రస్ట్ యొక్క పేరును నామకరణం చేయడం జరిగింది .మానవసేవే మాధవసేవ అనే సేవా దృక్పథంతో జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగింది .అదేవిధంగా జంపన్న చారిటబుల్ ట్రస్ట్ బైలాస్ లో 100 నుండి 150 అంశాలను చేర్చడం జరిగింది .వాటిలో పేద విద్యార్థులను చదివించడం ప్రోత్సహించడం పేదలకు ఆరోగ్యం రీత్యా బాధపడుతున్న పేదలకు వైద్య సదుపాయాలకు అయ్యే వైద్యమును చేయించడం పేద రైతులను ఆదుకోవడం వృద్ధుల సహాయ పడడం గ్రామాలలో మంచినీటి సదుపాయం కల్పించడం దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆదుకోవడం గో సంరక్షణ ,ఆరోగ్య రీత్యా అంబులెన్స్ ను ఏర్పాటు చేయడం జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఫ్రీ భోజనం మొదలగునవి బైలాసులో 100 నుంచి 150 అంశాలు చేర్చడం జరిగింది అదేవిధంగా భూక్య జంపన్న మాట్లాడుతూ తన ట్రస్టు ద్వారా పేదవారికి పదిమంది ఆకలి తీర్చిన తన జన్మ ధన్యమని భావించు కుంటాను అని అన్నారు భగవంతుడు మనకు భూమి మీద పుట్టించిండు అంటే ఏదో ఒక కారణం ఉంటుంది ప్రతి మనిషి ఎప్పుడూ నేను నా కుటుంబం నా సంపాదన అని కాకుండా పేదవాడికి సహాయం చేస్తే ఆ భగవంతుడు మనం చేసిన పుణ్యానికి మనకు లేదా మన పిల్లలకు మంచి కలుగుతుంది మనం మంచి చేస్తే మంచి .మనం చెడు చేస్తే చెడు తిరిగి మనకు భగవంతుడు ఇస్తాడు దానినే లాఫ్ కర్మ అని అంటారు మనము మంచి కర్మను చేస్తే మంచి ఫలితాన్ని పొందుతాము మనము చెడు కర్మను చేస్తే చెడు ఫలితాన్ని పొందుతాము ప్రతి ఒక్కరు కూడా మంచి చేద్దాము మంచి కర్మను పొందుదాము.ఈ కార్యక్రమంలో జంపన్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్ , గుండారపు రాజు గంగపుత్ర, గణేష్ పరిడ,నేరెళ్ల శ్రీకాంత్, గజ్జేల బోట్ల కార్తీక్ రాంబాబు, శ్రీను రెడ్డి, మహేష్ యాదవ్, రవీందర్ గౌడ్, చాకలి సాంబయ్య, అమ్మ రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కురవి లో అంబేద్కర్ విగ్రహానికి ఘోర అవమానం

- చూస్తూ చూస్తున్నట్టుగా పట్టించుకోని అంబేద్కర్ దళిత సంఘాలు.
- రాజ్యాంగం రచించిన అంబేద్కర్ కి సిమెంట్ దుమ్మి ధూళితో విగ్రహ.



కురవి,నిజంచెపుతాం,ఆగస్టు, 04: కురవి మండల కేంద్రంలోని దళిత వాడలు 250 మంది ఉన్న దళితుల ఆరాధ్య దైవం అంబేద్కర్ కి దుమ్ము ధూళితో రక్షణ లేకుండా ఆయన విగ్రహంపై సిమెంటు ఇటుకలు వేసి ఘోర అవమానం చేయడం జరుగుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. అంబేద్కర్ పేరు చెప్పుకొని దళిత సంఘాలు అంబేద్కర్ విగ్రహం ముందు వచ్చి టీ తాగుకుంట కూడా చూసిచూడనట్టుగా విగ్రహం సిమెంటు దుమ్ము ధూళితో కార్మికుల ఉమ్ముతో విగ్రహాన్ని అప్రసిష్టం చేస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇంతవారికి దళిత సంఘాలు స్పందించడంపై గత ప్రభుత్వం టిఆర్ఎస్ లీడర్ల ప్రభావం కావచ్చు అని ప్రజలు బహుమాటంగానే చర్చించుకుంటున్నారు. రాజ్యాంగ సృష్టికర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యంగా దళితుడు ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ సాహెబ్ అంబేద్కర్ కి ఇలాంటి ఘోర అవమానం ఎప్పుడు జరగలేదని గుడి సెంటర్లోని ప్రయాణికులు ప్రజలు చూసి అంబేద్కర్ కి దిక్కు ఎవరూ లేరా అని మండల కేంద్రంలోని హాస్యపదంగా నవ్వుకుంటున్నారు.మమ్మల్ని దళితులు ఏం చేస్తారనే ఖండా కావడంతోని విగ్రహాన్ని సిమెంటు దుమ్ముతో బిఆర్ఎస్ మాజీ జడ్పిటిసి ఇల్లు పర్మిషన్ లేని అంతస్తులు కట్టించుకుంటూ వారికి కొమ్ము కాస్తున్న అంబేద్కర్ వారసులు ఇష్టారాజ్యంగా ఎవరిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.దళిత సంఘాలు పేరు చెప్పుకొని శాలలు కప్పుకోవటం కాదు ఆయన ఇచ్చే విలువ తన అంబేద్కర్ బాటలు నడిచేటోడే నిజమైన అంబేద్కర్ వారసులని చెప్పుకోవాలని గ్రామస్తులు కోరుకున్నారు. ఇప్పటికైనా స్పందించి ఆయనకు రక్షణ కల్పిస్తారని బాధ్యత దళిత సంఘాలు దళితులకు ఉన్నదని ఇంటి యజమానితో బహిరంగంగా వారితో క్షమాపణ చెప్పించి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి రంగులతో ఆయన రూపురేఖల్ని తీర్చిదిద్దాల ప్రజలు కోరుకుంటున్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ఏటూరునాగారం(ములుగు)ఆగస్టు4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:సోమవారం (ఆగస్టు 5 వ తేదీన ) కలెక్టరేట్ లో జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 5 నుండి 9 వరకు నిర్వహించే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ ప్రజలను కోరారు. తిరిగి వచ్చే సోమవారం యథావిధిగా ప్రజావాణి ఉంటుందని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

## రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టు లకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



గార్ల, ఆగస్టు 4, నిజం న్యూస్:– అట్టహాసంగా ఐజేయూ మండల ప్రథమ మహాసభ.జిల్లాలోని వివిధ స్థాయిలలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు నూతన ప్రభుత్వం ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు చింతనూరి శ్రీనివాస్ కోరారు. మండలంలోని కృష్ణ తార ఫంక్షన్ హాల్ లో షోయబుల్లాఖాన్ నగర్ లో రూపన్ శంకర్ అధ్యక్షతన ఆదివారం జరిగిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు టియూడబ్లూజే (ఐజేయూ) మండల ప్రథమ మహా సభకు జిల్లా అధ్యక్షులు, చింతనూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలలో పని చేస్తున్న జర్నలిస్టు ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సంఘం ఐజేయూ అని స్పష్టం చేశారు. సమాజంలో ఉన్న ప్రతి సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టు లు వారి సమస్యలు పరిష్కారానికి మాత్రం అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయంలో వంచనకు గురైన జర్నలిస్టు లకు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పది లక్షల భీమా సౌకర్యం, ప్రయివేట్ పాఠశాలలో ఉచిత విద్య అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందుగా పత్రిక రంగానికి విశేషం గా కృషి చేసి ప్రాణాలు అర్పించిన షోయాబుల్లా ఖాన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సమావేశంలో ఎస్సై జీనత్ కుమార్, సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి లు పాల్గొని సౌహార్ద సందేశాలు అందించారు. జిల్లా కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంధసిరి రవి,జిల్లా ఉపాధ్యక్షులు షేక్ బుడాన్,సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్, కౌన్సిల్ సభ్యులు తోడేటి రాము,వెంకటరమణ,ఆవుల యుగేందర్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కోశాధికారి గండి సీతారాం,మండలంలోని వివిధ పత్రికల జర్నలిస్టు లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మంథని లో 2004 - 2007 డిగ్రీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**- స్నేహితుల దినోత్సవం రోజున పండగల జరుపుకున్న గెట్ టు గెదర్ పార్టీ**

**- కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ మరియు లెక్చరర్స్**

మహాదేవపూర్ - మంథని (భూపాలపల్లి - పెద్దపల్లి) ఆగస్టు 4 (నిజం చెబుతాం న్యూస్) పెద్దపల్లి(కరీంనగర్) జిల్లా మంథనిలో 2004 నుంచి 2007 వరకు డిగ్రీని పూర్తిచేసిన విద్యార్థులు, పూర్వ విద్యార్థుల సమ్మేళనం స్థానిక లక్ష్మీ భారతి కళ్యాణ మండపం లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థులు, గురువులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. కళాశాల అధ్యాపకు బృందాన్ని విద్యార్థులు శాలువా మరియు పుష్పగుచ్ఛాలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మరియు కార్యక్రమంలో విద్యార్థులు ఆనాటి మధుర జ్ఞాపకాలు మరియు తన జీవితం లో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకున్నారు. మరియు సంస్కృతి కార్యక్రమాలు పాటలతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు మరియు కళాశాల ప్రిన్సిపల్ లెక్చరర్స్ పాల్గొన్నారు.

**దేవులపల్లి కృష్ణ నిజం న్యూస్ రిపోర్టర్ మహాదేవపూర్.**

## అగ్రీగోల్డ్ బాధితులకు ప్రభుత్వం అండగా నిలవాలి



రామగుండం ఆగస్టు 4, నిజం న్యూస్. ఆత్మహత్యలు చేసుకున్న అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాలకు 5లక్షలు నష్టపరిహారం చెల్లించాలి. అగ్రిగోల్డ్ ఆస్తులు వేలం వేసి బాధితులకు ప్రభుత్వం డబ్బులు చెల్లించాలి.అగ్రిగోల్డ్ బాధితుల కొరకు అసెంబ్లీలో చర్చించిన సిపిఐ నేత కూనమనేని సాంబశివరావుకి ధన్యవాదాలు తెలిపారు.ఖనిలో అగ్రిగోల్డ్ యాజమాన్యం సంస్థ దిష్టిబొమ్మ దగ్ధం.

## అన్నదాతకు ఊపిరిపోసిన అంబులెన్స్ ఆపద్బాంధవులు

**- పంటపొలంలో మందుతాగి అపస్మారక స్థితికి ,వైద్యంతో మెలుకువ స్థితికి.**



ఏటూరునాగారం(నర్సింహసాగర్)ఆగస్టు4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:దేశానికి అన్నంపెట్టే దాత,అన్నదాత ఏ కష్టం వచ్చిందో ఏమో,ఏ కరువు అప్పు ప్రాణ ముప్పు అయిందో ఏమో పని చేసే పంట పొలంలోనే గడ్డి మందు తాగి అక్కడే కుప్పకూలిపోయాడు. పక్క పొలంలో వరినాట్లు వేస్తున్న కూలీలు గమనించి 108 అంబులెన్స్ కి ఫోన్ చెయ్యగా సమాచారం అందుకున్న అంబులెన్స్ సిబ్బంది ఈఏంటి శివలింగం ప్రసాద్,పైలట్ రాజేశ్వర్ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని గమనించగా అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్న బేతి సాంబయ్య38 సంవత్సరాలలు నర్సింహసాగర్ గ్రామం పరీక్షించగా బిపి, రక్త నమూనా, నాడీ వ్యవస్థ, ఆక్సిజన్ సరిగా అందకపోవడాన్ని గమనించి డాక్టర్ ఈఆర్సిపి దుర్గా ప్రసాద్ సూచన సలహాలతో వెంటనే ప్రాణ వాయువును అందించి, కావాల్సిన, మందులు వేసి, గ్లూకోసులు ఎక్కించి మేలుకువకి వచ్చేలా చేశారు. ప్రాథమిక చికిత్స అనంతరం అంబులెన్స్ లో ఈఏంటి మానిటర్ పర్యవేక్షణలో హుటాహుటిన మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తీసుకెళ్లి భాదితుని పరిస్థితిని వైద్యులకు వివరించి ఆసుపత్రిలో చేర్పించారు.ఆపదలో వెంటనే స్పందించి ఆపద్బాంధవులుగా నిలిచి ప్రాణాలని కాపాడిన అంబులెన్స్ సిబ్బందికి సాంబయ్య కుటుంబ సభ్యులు,భార్య, కూతురు తమ్ముడు చంటి కృతజ్ఞతలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు.

## తొర్రూర్ టౌన్ ఫోటో స్నేహితుల దినోత్సవం ను కేక్ కట్ చేస్తున్న చిత్రం

**- సృష్టిలో స్నేహబంధం ఎంతో గొప్పది**

**- తొర్రూర్ సి ఐ సంజీవ**




తొర్రూర్ ఆగస్ట్04(నిజం న్యూస్)సృష్టిలో స్నేహబంధం ఎంతో గొప్పదని ముఖ్యఅతిధులుగా విచ్చేసిన తొర్రూర్ సి ఐ సంజీవ ఎస్సై కూచిపూడి జగదీశ్,ప్రముఖ వైద్యులు లయన్స్ క్లబ్ జిల్లా పూర్వ గవర్నర్ డాక్టర్ కే. రాజేందర్ రెడ్డి లు చెప్పారు. ఆదివారం పట్టణం లోని విశ్రాంతి భవనం లో తొర్రూర్ స్నేహ బృందం ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఒకరి ఒకరికు ఫ్రెండ్ షిప్ బాండ్ లు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి మాట్లాడుతూ స్నేహం విలువ ఆపదలో ఉన్నవారిని ఆదుకున్నప్పుడు ఆ స్నేహబంధం ఎంత విలువైనదో తెలుస్తుందని, నిస్వార్ధ బంధం ఒక్క స్నేహం అని చెప్పారు. మిత్ర బృందం గత 10ఏళ్ల కు పైగా అన్ని వర్గాల స్నేహితులతో నిర్వహించడం ఎంతో ప్రశంసనీయం అన్నారు. మానవ సంబందాలలో రక్త సంబంధం కన్నా స్నేహ బంధం గొప్పదని తారతమ్యలను చూపదని సమానత్వం ను లోకానికి చాటుతుందని, మానవ జీవిత చరమాంకం లో ఆదుకునేది స్నేహం మాత్రమే అన్నారు. చెడు స్నేహాలను చేయొద్దని యువత ను కోరారు.జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, స్నేహితుల దినోత్సవ కమిటీ కల్లూరి నాగేంద్ర చారి గోపారపునాగేశ్వరరావు,దామెర సరేష్ దేవరకొండ క్రిష్ణ ప్రసాద్, శ్రీరామ్ రాజమౌళి,రాగి శ్రీనివాస చారి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్,తోట శ్రీనివాస్ చిదిరాల శ్రీనివాస్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ పెద్దగాని సోమ య్య యాకూబ్ రెడ్డి నాగేశ్వర రావు మీడియా మిత్రులు వజినపల్లి అనిల్,ఇమ్మడి రాంబాబు వినోద్ రెడ్డి,అశోక్ రెడ్డి,రాము,అమిర్ ఉపేందర్, శ్రీనివాస్, కందుకూరి రాజు సోమేశ్వర చారి,కృపాకర్ రాజు చిట్యాల వెంకన్న,అన్వర్ రామగిరి భాస్కర చారి, స్నేహితులు పాల్గొన్నారు.

## నామల పాడు ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో కనీస వసతులులేక,విద్యార్థులు ఏకరువు





బయ్యారం :ఆగష్టు. 04.(నిజం చెపుతాం ) ,బయ్యారం ,మండలంలో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, ఏజెన్సీలోని స్థానికులకు నాణ్యమైన విద్య అందించేందుకు పాలకులు వాటిలో మౌళిక వసతులు సమకూర్చక పోవడంతో ఏకలవ్య పాఠశాలలో విధ్య అందని ద్రాక్ష లా మారింది.వివారాలలోనికి వెలితే మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని నామాలపాడు గ్రామంలో ఏకలవ్య రెసిడెన్షియల్ పాటశాల కు 2016 సం ,,లో సుమారుగా 10 కోట్లతో నిర్మాణం చేసి ,2022 సం ,,లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వర్చివల్ లో ప్రారంభోత్సవం గావించారు. నిర్మాణం చేసిన గుత్తేదారులు అక్కడ మౌళిక వసతులు నీరు లేక పోవడంతో ప్రారంభ సమయం నుండి అందులో ఉన్న విద్యార్థులు , భోధనఉపాధ్యాయులు నీరు లేక ట్యాంకర్ లతో నీటిని సప్లై చేస్తున్నా అవి ఏమాత్రం 500 మంది విద్యార్థులకు సరిపోక,నీటి కోసం ఏకరువు పెడుతున్నారు. మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటు చేసిన సాంకేతిక కారణాలతో వాటర్ రావడం లేదని విద్యార్థులు తెలిపారు. హాస్టల్ విద్యార్థులు నీరు లేక రెండు నుండి మూడు రోజులకు ఒక సారి స్నానాలు చేస్తున్నట్లు,ఆరోపిస్తున్నారు. ,నెల రోజుల నుండి నీటి కొరత తీవ్రంగా ఉండటంతో విద్యార్థులు ,టీచింగ్ ఉపాద్యాయుల వారం రోజులకు ఒక సారి ఇంటికి వెళ్లి వారి నిత్య ధరించే బట్టలను వాష్ చేసుకొని పాఠశాల కు వస్తున్నట్లు ,విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. రెసిడెన్షియల్ లో చేసే భోజనం ,కూరలు సరిగా ఉండటం లేదని ,అన్నం లో పురుగులు ,ఉడికి ఉడకని వంటకాలు విద్యార్థులకు అందిస్తున్నట్లు ఆవేధన వ్యక్తం చేశారు.ఇంత జరుగుతున్నా ఈ విషయం గోప్యంగా ఉంచడంపై ఏకలవ్య పాఠశాలప్రిన్సిపాల్ పై పేరెంట్స్ మండి పడుతున్నారు.

**దీనిపై ప్రిన్సిపాల్ వివరణ కోసం ఫోన్ చేయగా వారు స్పందించలేదు.**

## ఫార్మసిస్టులకు సూచన

**- ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడుతన్నీరు వేణు**




తొర్రూర్ ఆగస్ట్ 04(నిజం న్యూస్)ప్రతి మెడికల్ షాపులో ఫార్మసిస్ట్ ఉండేటట్టు చూసుకోవాలని వారిచే మాత్రమే మెడిసిన్స్ డిస్ట్రిబ్యూట్ చేయించాలని మెడికల్ షాప్స్ కి ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు తన్నీరు వేణు సూచించారు.. డ్రగ్ అండ్ కాస్మోటిక్ ఆక్ట్ 1940 ప్రకారం మెడిసిన్స్ ని ఫార్మసిస్ట్ మాత్రమే అమ్మకాలు జరపాలని మరియు షెడ్యూల్డ్ హెచ్ మరియు హెచ్1 రికార్డ్స్ కచ్చితంగా మెయింటైన్ చేయాలని తగు జాగ్రత్తలు తీసుకొని షాప్స్ రన్ చేసుకోవాలని సూచించారు ఈ మధ్యకాలంలో చాలా హాస్పిటల్లోని ఫార్మసీలలో మరియు జనరల్ మెడికల్ షాపులలో ఎక్స్పైరీలు చూసుకోకుండా ప్రజలకు అమ్మకాలు జరుగుతున్న కారణంగా చాలా వాటి మీద చర్యలు తీసుకోవడం జరిగింది అలా జరగకుండా చూసుకోవాలని సూచించారు. మరియు ఫార్మసీ గ్రాడ్యుయేషన్ చేసిన వాళ్ళు పిసీఐ రిజిస్టర్ అయి ఉండి తన సర్టిఫికెట్ ని ఎవరికీ కిరాయి కి ఇవ్వకూడదని మరియు కిరాయికి ఇచ్చిన ఫార్మసీలు ఎలాంటి తప్పులు జరిగిన అది ఫార్మసిస్ట్ పై మాత్రమే కేస్ అవుతుందని తెలుసుకోవాలని సూచించారు అలా జరిగిన క్రమంలో లైసెన్స్ ని మరియు తన సర్టిఫికెట్ ని సస్పెండ్ చేస్తారని లేదా రిజిస్టర్ నుంచి తొలగిస్తారని సూచించారు కావున ఫార్మసిస్టులు ఎవరూ కూడా తమ జీవితాన్ని వేరే వారికోసం త్యాగం చేయాల్సిన అవసరం లేదని పై చర్యలకు దిగకూడదని సూచించారు.

## మంత్రి ముఖ్య సహాయానిది చెక్కులు పంపిణీ



తంగళ్లపల్లి, ఆగస్ట్ 4, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క రవి ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి సహాయానిది చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. లబ్ధి దారులు: పెద్ది రాములు 5500, పంజా ప్రేమల 19500, పెద్ది వజ్రవ్వ 10500, సందిరి రాణి 21000, మెరుపుల దేవేంద్ర 5000, దుబ్బాక సంజీవ్ 24500, ఆల్లునూరి పద్మ 18000, కడారి భూమవ్వ 6000, కడారి లక్ష్మి 20500, పన్యాల రాగయ్య 7,500 అమరగొండ రేణుక 6000, ఎ. మొండయ్య45000, బి. ఎల్లయ్య 30000, గోనెపెల్లి శరణ్య 9000, టి. కావేరి7500, ఆసాని వనజ 13500, బాస మాలతి 18000, ఇట్టి చెక్కులను మాజీ సర్పంచ్ గణప శివజ్యోతి, సిరిసిల్ల ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, మాజీ ఎంపీటీసీ బుస్స స్వప్న- లింగం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుస్స లింగం, రాగిపెల్లి కిష్టారెడ్డి, మాజీ వార్డు సభ్యులు పసుల శేఖర్, పెద్ది రఘు, కాంగేస్ నాయకులు పన్యాల దుర్గారెడ్డి చేతుల మీదిగా లబ్ధిదారులకు పంపిణి చేయడం జరిగింది.17 మంది లబ్ధి దారులకు గాను 2,67,000 పంపిణి చేయడం జరిగింది. ఇందుకు గాను లబ్దిదారులు సిఎం కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఫలించిన చర్చలు.. దీక్ష విరమించిన నేతన్నలు



**- నిమ్మరసం అందజేసి దీక్ష విరమింపజేసిన అదనపు కలెక్టర్:**

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్ట్ 4, (నిజం చెపుతాం) గత కొద్దిరోజులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేత్కర్ చౌరస్తా ధగ్గేరా నేతన్నలు చేపట్టిన నిరసన దీక్షలు ఆదివారం విరమించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నేతన్నల సమస్యలపై ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్, సెస్ చైర్మెన్ చిక్కాల రామారావుతో కలిసి చర్చించిన అనంతరం అదనపు కలెక్టర్ సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో దీక్ష స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నేతన్నలకు నిమ్మరసం అందజేసి దీక్ష విరమింప జేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ప్రకటించారు. పరిశ్రమ తరపున ఇచ్చిన డిమాండ్స్ ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు.

## ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

- వేములవాడ ఏరియా ఆసుపత్రి సేవలు నియోజకవర్గ ప్రజలు వినియోగించుకోవాలి
- త్వరలో పోస్టుమార్టం సేవలు అందుబాటులో ఉంటాయి
- పూర్తిస్థాయిలో గైనకాలజీ సేవలు అందుబాటులోకి
- సిటీ స్కాన్ సేవలు వినియోగించుకోవాలి
- బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం
- వేములవాడ ఏరియా ఆసుపత్రి సందర్శనలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- వార్డులు, గదుల పరిశీలన- అందిస్తున్న సేవలపై ఆరా





వేములవాడ,ఆగస్టు 4,(నిజం చెపుతాం) నియోజవర్గంలోని ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఈ ఈ మేరకు పక్క ప్రణాళికతో ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ ఏరియా ఆసుపత్రి నీ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా దవాఖానలోని పలు వార్డులు, ప్రసూతి విభాగం, పాలియేటివ్ కేర్, మేల్ వార్డ్ లు తనిఖీ చేశారు. ఆయా వార్డుల్లో రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. పలువురు బాలింతలతో మాట్లాడారు. అనంతరం వైదులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.దవాఖానలో ఎందరు వైద్యుల, సిబ్బంది పోస్టుల వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఎందరు కావాలో దవాఖాన బాధ్యులను ఆరా తీశారు. వేములవాడ ఏరియా ఆసుపత్రిలో కావాల్సిన వసతుల పై ఆరా తీసి, వాటికి కావాల్సిన వాటికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సీటీ స్కాన్ యంత్రం వాడుతున్నారా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. దానికి కావాల్సిన ఏర్పాట్లపై వివరాలు తీసుకున్నారు. పూర్తిస్థాయిలో సేవలు అందుబాటులో ఉన్నాయని విప్ స్పష్టం చేశారు. ప్రతి రోజూ ఎంత మంది రోగులు వస్తున్నారని? గత నెలలో మొత్తం ఎంత మంది వచ్చారు? ఇన్ పేషెంట్ ఎందరు అయ్యారు? క్యాంటీన్ నడుస్తున్నాదా? అని ఆరా తీశారు. ఈ సందర్భంగా పోస్ట్ మార్టం చేసేందుకు కేటాయించిన గదిని విప్, కలెక్టర్ పరిశీలించారు. పోస్ట్ మార్టం సేవలు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని ప్రకటించారు. గైనకాలజిస్ట్, ఈ ఎన్ టీ, ఎముకల, జనరల్ సర్జన్ వైద్యుల సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆర్తో డాక్టర్ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని పూర్తిస్థాయిలో ఆపరేషన్లు కూడా చేస్తారని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ వేములవాడ ఏరియా ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.పాలియేటివ్ కేర్ లో చికిత్స పొందుతున్న కోనరావుపేటకు చెందిన ఆడేపు చంద్రమౌళి, కనగర్తికి చెందిన ఈగ ముకుందంతో మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వారికి ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, వారికి కావాల్సిన పూర్తి వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని విప్ సూచించారు.వారి వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డీఎంహెచ్ఓ వసంతరావు, డీసీహెచ్ఎస్ పెంచలయ్య, ఇంచార్జ్ సూపరింటెంట్ సంతోష్ చారి, డాక్టర్లు ప్రవీణ్, శ్రీనివాస్, వేములవాడ అర్బన్ తాసిల్దార్ మహేష్ కుమార్, వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

